# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 12 | సంచిక : 231 | ఆదివారం 12-01-2025 | పేజీలు : 12 | వెల-6




## కొండపోచమ్మ సాగర్ డ్యాంలో పడి ఐదుగురు హైదరాబాద్ యువకుల మృతి

ఈత కోసం వెళ్లి ఐదుగురి మృతి

మృతి చెందిన వారిలో ఇద్దరు అన్నదమ్ములు



తెలంగాణలోని సిద్దిపేట జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. జిల్లాలోని మార్కూర్ మండలం కొండపోచమ్మ సాగర్ డ్యాంలో పడి ఐదుగురు మృతి చెందారు. మృతులను ధనుష్ (20), లోహిత్ (17), దినేశ్వర్ (17), జతిన్ (17), శ్రీనివాస్ (17)గా గుర్తించారు. మృతి చెందిన ధనుష్, లోహిత్ ఇద్దరూ సొంత అన్నదమ్ములు. మృతదేహాలను స్థానిక ఆసుపత్రికి తరలించారు.

హైదరాబాద్ నగరానికి చెందిన ఏడుగురు యువకులు ఈరోజు కొండపోచమ్మ సాగర్‌కు వచ్చారు. వారు ఈత కోసం నీళ్లలోకి దిగారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తూ ఐదుగురు నీట మునిగి చనిపోయారు. మిగిలిన ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. విషయం తెలియగానే స్థానిక పోలీసులు ఘటనా స్థలికి చేరుకున్నారు.

## లాస్ ఏంజెలెస్ కార్చిచ్చు... రూ. 10 వేల కోట్ల విలాసవంతమైన భవంతి దగ్ధం

లాస్ ఏంజెలెస్ ను బుగ్గి చేస్తున్న కార్చిచ్చు

మరుభూమిని తలపిస్తున్న సంపన్న నగరం

ఆస్తి నష్టం 150 బిలియన్ డాలర్లకు పెరగొచ్చని అక్యూవెదర్ అంచనా

2లో



అమెరికాలోని లాస్ ఏంజెలెస్ నగరాన్ని కార్చిచ్చు బుగ్గి చేస్తోంది. ఎక్కడ చూసినా కాలిపోయి బూడిదగా మారిన ఇళ్లు కనిపిస్తున్నాయి.

# గ్రీన్ కో సోలార్ పార్క్ ప్రాజెక్టును సందర్శించిన పవన్



కర్నూలు జిల్లా ఓర్వకల్లులో గ్రీన్ కో సోలార్ పార్క్ ప్రాజెక్టును సందర్శించిన పవన్ కల్యాణ్

తొలుత ఏరియల్ వ్యూ... తర్వాత రోడ్డు మార్గం ద్వారా పరిశీలన



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేడు కర్నూలు జిల్లా ఓర్వకల్లులో పర్యటించారు. ఇక్కడి గ్రీన్ కో సోలార్ పార్క్ ను ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. సోలార్ పార్క్, పంప్డ్ స్టోరేజి ప్రాజెక్టు సైట్ లను హెలికాప్టర్ ద్వారా పరిశీలించారు. ఏరియల్ వ్యూ అనంతరం రోడ్డు మార్గంలో ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడుతూ, మొత్తం 2,800 ఎకరాల్లో ఈ ప్రాజెక్టు నిర్మిస్తున్నారని, ఇంత భారీ ప్రాజెక్టును మన రాష్ట్రంలో నిర్మిస్తున్నారంటే చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఇటువంటి సమీకృత ప్రాజెక్టు దేశంలో మరెక్కడా లేదని వెల్లడించారు. సోలార్ పవర్ రంగంలో గ్రీన్ కో కంపెనీకి అంతర్జాతీయస్థాయిలో మంచి పేరుందని తెలిపారు. గ్రీన్ కో మన దేశంలో లక్షన్నర కోట్ల రూపాయల పెట్టుబడి పెడుతోందని, అందులో భాగంగా మన రాష్ట్రంలో రూ.35 వేల కోట్ల పెట్టుబడి పెడుతోందని వివరించారు. గ్రీన్ కో సోలార్ పవర్ కంపెనీ ద్వారా లక్షల మందికి ఉపాధి లభిస్తుందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. కాగా, ఈ ప్రాజెక్టు భూమి విషయంలో రెవెన్యూ, అటవీశాఖ మధ్య చిన్న వివాదం ఏర్పడిందని తెలిపారు. ఈ వివాదాన్ని సామరస్య పూర్వకంగా పరిష్కరించాలని కేంద్రాన్ని కోరామని వెల్లడించారు. భవిష్యత్తులో గ్రీన్ కో సోలార్ పార్క్ ప్రాజెక్టు పర్యాటక కేంద్రం కానుందని పవన్ వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్టుకు కేంద్రం కూడా తగిన సహకారం అందించాలని ఆశిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే రూ.12 వేల కోట్ల పెట్టుబడులు పెట్టిందని, ఈ ప్రాజెక్టు వల్ల జిల్లాకు, రాష్ట్రానికే కాదు... దేశానికి కూడా మంచి పేరొస్తుందని తెలిపారు.

కర్నూలు పల్లె వెలుగు




వైసీపీ అక్రమార్కులకు మంత్రి అండ

ఉమ్మడి కృష్ణాలో విచిత్ర బంధం

నాడు అడ్డగోలుగా మట్టి దందా

వల్లభనేని, కొడాలి అనుచరుల పాత్ర

కూటమి ప్రభుత్వం వచ్చాక వెలుగులోకి

75 కోట్లు జరిమానా వేయాలని నివేదిక

నోటీసులు ఇవ్వకుండా అడ్డుకుంటున్న మంత్రి

కూటమి ప్రమాణ స్వీకార సభకూ వల్లభనేని అనుచరులు మట్టి తరలింపు

4.8 కోట్ల బిల్లులు చేయించిన మంత్రి

ఇప్పటికీ వంశీ అనుచరుడి అక్రమ మైనింగ్

18 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి తరలింపు

లారీలు సీజ్ చేస్తే.. విడిపించిన మంత్రి

2లో

జగన్ జమానాలో ఉమ్మడి కృష్ణా? జిల్లాలో వైసీపీ నేతలు అక్రమంగా కొండలు, భూములు తవ్వి మట్టిని ఎత్తుకెళ్లిపోయారు. కూటమి సర్కారు వచ్చాక ఫిర్యాదులు రావడంతో గనుల శాఖ అధికారులు అక్రమాలను గుర్తించారు. వైసీపీ నేత వల్లభనేని వంశీ ప్రధాన అనుచరుడు కె.సతీష్ మట్టి మైనింగ్‌పై రూ.35 కోట్లు, మాజీ మంత్రి కొడాలి అనుచరుడి మైనింగ్‌పై రూ.40 కోట్లు పెనాల్టీ వేయాలని నివేదికలు సిద్ధం చేశారు. అయితే గనుల శాఖతో సంబంధం లేని ఓ టీడీపీ మంత్రి వారికి నోటీసులు ఇవ్వకుండా అడ్డుకుంటున్నారు.
కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా వల్లభనేని వంశీ అనుచరుడు కె.సతీష్ అక్రమ మైనింగ్ ఆగడం లేదు.



రాష్ట్రంలోని వివిధ వర్గాలకు బకాయిలు విడుదల చేస్తున్న ప్రభుత్వం

రూ.6,700 కోట్ల బకాయిలు విడుదల చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటన

ఈ నిర్ణయం లక్షల మంది ఇళ్లలో సంతోషాన్ని తెస్తుందని వెల్లడి

## సంక్రాంతి వేళ శుభవార్త చెప్పిన సీఎం చంద్రబాబు

పండుగ వేళ సీఎం చంద్రబాబు శుభవార్త చెప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు, రైతులు, విద్యార్థులు, చిరు వ్యాపారులు, చిన్న కాంట్రాక్టర్లు, పోలీసు సిబ్బందికి ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు విడుదల చేస్తున్నామని నేడు ప్రకటించారు. రూ.6,700 కోట్ల మేర బకాయిలు విడుదల చేస్తున్నామని వెల్లడించారు. సంక్రాంతి పండుగ సమయంలో రాష్ట్రంలో వివిధ వర్గాలకు మేలు చేసేలా నేడు ఆర్థికపరమైన నిర?యం తీసుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని చంద్రబాబు పేర్కొన్నారు. అనేక ఆర్థిక ఇబ్బందులు, అనేక సవాళ్లు ఉన్నప్పటికీ, ఆయా వర్గాలకు మేలు చేయాలనేదే తమ ప్రయత్నమని స్పష్టం చేశారు. “బకాయిలకు సంబంధించిన నిధుల విడుదలపై నేడు తీసుకున్న నిర?యం లక్షల మంది ఇళ్లలో సంతోషాన్ని తెస్తుంది. పండుగ వేళ వారి ఆనందం మాకు అత్యంత సంతృప్తినిస్తుంది. రాష్ట్రంలోని అన్ని వర్గాలకు మేలు చేసేలా నిరంతరం శ్రమిస్తాం... ప్రజల సంతోషం కోసం ప్రతిక్షణం పనిచేస్తాం... అందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు” అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

## చంద్రబాబు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు...

తిరుపతి తొక్కిసలాట బాధ్యులపై కేసులు ఎందుకు నమోదు చేయలేదన్న రోజా

ప్రమాదానికి కారణమైన వారిని సీఎం, డిప్యూటీ సీఎం కాపాడుతున్నారని విమర్శ

పవన్ వ్యాఖ్యలు ప్రజలను కన్ఫ్యూజ్ చేసేలా ఉన్నాయని వ్యాఖ్య




తిరుపతి తొక్కిసలాట ఘటనపై వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా మరోసారి తీవ్ర స్థాయిలో స్పందించారు. ఈ ఘటన నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆమె అన్నారు. చంద్రబాబుతో పాటు జిల్లా ఎస్పీ, టీటీడీ పాలకమండలి సభ్యులు అందరిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సుమోటోగా కేసు నమోదు చేయాలని కోర్టులకు విన్నవించారు.

# మా వాళ్లే వదిలేయ్!

తవ్వకాలు జరిపేది తిరువూరు నియోజకవర్గంలో అయితే... ట్రాన్సిట్ పర్మిట్లు చూపుతోంది నూజివీడు నియోజకవర్గంలో..! దీనికి కూడా తెరవెనుక సారథి సదరు మంత్రి గారే. అధికారులు అక్రమ మైనింగ్ లారీలను పట్టుకుంటే వెంటనే మంత్రి రంగంలోకి దిగిపోతారు. స్వయంగా ఫోన్ చేసి లారీలను విడిపిస్తున్నారు.

గన్నవరం నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం ప్రమాణ స్వీకార సభకు వల్లభనేని వంశీ అనుచరులు కె.సతీష్, రఘు మట్టి, ఇతర వనరులు సమకూర్చారు. ఇందుకుగాను వారికి రూ.4.8 కోట్ల బిల్లులు మంజూరు చేయించారు. ఈ ఘనత కూడా సదరు మంత్రి గారిదే.

వైసీపీ అక్రమార్కులు చేసిన, చేస్తున్న మట్టి మాఫియాకు ప్రత్యక్షంగా, పరోక్షంగా స్వయానా ఓ టీడీపీ మంత్రి అండదండలు అందిస్తున్నారు. బిల్లులు ఇప్పించే దగ్గరి నుంచి, దొంగ రవాణా బిల్లుల జారీ వరకు సకలం మంత్రిగారే స్వీయ పర్యవేక్షణ చేస్తున్నారు.

అక్రమ మైనింగ్ వాహనాలను రెవెన్యూ, గ నుల శాఖ విజిలెన్స్ విభాగాలు సీజ్ చేస్తుంటే మంత్రి ఆగమేఘాల మీద కదిలిపోతున్నారు. అవి తమ మనుషుల వాహనాలేనని, వాటిని వదిలేయాలంటూ స్వయంగా ఫోన్లు చేస్తున్నారు. ఇక ఆయన పేషీ అయితే మట్టి మాఫియా సేవలో తరించిపోతోంది. ఉమ్మడి క ృషా? జిల్లాలో చిచ్చురేపుతున్న మట్టి మాఫియాకు సారథిగా సదరు మంత్రి వ్యవహరిస్తుండటం కలకలం రేపుతోంది.

**విజిలెన్స్ విచారణకు మోకాలడ్డు**

జగన్ జమానాలో ఉమ్మడి క ృషా? జిల్లాలో వైసీపీ నేతలు రెచ్చిపోయి అక్రమ మైనింగ్‌కు పాల్పడ్డారు. కొండలు, సాగు భూములు ఏవీ వదల్లేదు. ఇటు పర్యావరణానికి హాని చేయడంతో పాటు ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టారు. వైసీపీ మాజీ మంత్రి కొడాలి నాని, గన్నవరం వైసీపీ నేత వల్లభనేని వంశీ ప్రధాన అనుచరులు ఈ మట్టి మాఫియాలో కీలకమని ప్రజలే బాహాటంగా చెబుతున్నారు. వీరి అక్రమ మైనింగ్‌కు వ్యతిరేకంగా నాడు తెలుగుదేశం పార్టీ ఎన్నో పోరాటాలు చేసింది. ఈ క్రమంలో ఎందరో టీడీపీ కార్యకర్తలు, నేతలు.. వైసీపీ నేతల చేతుల్లో దారుణమైన భౌతికదాడులకు గురయ్యారు. కూటమి ప్రభుత్వం వచ్చాక నాడు వల్లభనేని వంశీ అనుచరులు కె.సతీష్, ఎల్.కిశోర్, కొడాలి నాని అనుచరులు భారీగా అక్రమ మైనింగ్‌కు పాల్పడ్డారని ఫిర్యాదులు అందాయి. దీంతో అక్రమ మైనింగ్‌పై గనుల శాఖ విజిలెన్స్ దాడులు కొనసాగాయి. భారీగా మట్టి తవ్వకాలు జరిగాయని, ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు నష్టం చేకూర్చారని గనుల అధికారులు గుర్తించారు.

ఈ నేపథ్యంలో కె.సతీష్ మట్టి మైనింగ్‌పై రూ.35 కోట్లు.. కొడాలి నాని అనుచరుడి మైనింగ్‌పై రూ.40 కోట్లు పెనాల్టీ విధించేలా గనుల శాఖ నివేదికలు సిద్ధం చేసింది. అంతే.. సదరు మంత్రి వారిని కాపాడుతానని వైసీపీ నేతలకు అభయం ఇచ్చారు. విజిలెన్స్ విచారణను ముగించ కుండా పెండింగ్‌లో పెట్టాలని, డిమాండ్ నోటీసులు తయారు చేయవద్దని గనుల అధికారులపై తీవ్ర ఒత్తిళ్లు చేస్తున్నారు. దీంతో గత ఆరు నెలలుగా విచారణ సా..గుతూనే ఉంది. అది ఎప్పటికి పూర్తవుతుందో తెలియనంతగా మంత్రి ఒత్తిళ్ల పర్వం కొనసాగుతోంది.

**విడదీయరాని బంధం**

గన్నవరం నియోజకవర్గంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకార సభ జరిగిన సంగతి తెలిసిందే. ఇందుకోసం పెద్ద ఎత్తున సభావేదికను ఏర్పాటు చేశారు. దీనికి వల్లభనేని వంశీ అనుచరులు కె.సతీష్, రఘు మట్టి, ఇత ర వనరులు సమకూర్చిపెట్టారు. రఘు అనే వ్యక్తి రైల్వే వర్క్‌లకు మాత్రమే గ్రావెల్ తరలించాలి. అలాంటిది సీఎం ప్రమాణ స్వీకార సభకు ఆయనతో మట్టి తరలింపచేశారు. ఆ తర్వాత టీడీపీ మంత్రి తన పలుకుబడి ఉపయోగించి అందరికంటే ముందుగా ఈ ఇద్దరికి కలిపి రూ.4.8 కోట్ల బిల్లులు విడుదల చేయించారు. ఇదీ మంత్రి ఘనత. ఒకవైపు సతీష్ చేసిన అక్రమ మైనింగ్‌పై విజిలెన్స్ విచారణ కొలిక్కి రాకుండా చేయడంతో పాటు ప్రభుత్వంలో ఆయనకు రావాల్సిన బిల్లులు సత్వరమే విడుదల చేయించడం గమనార్హం.

**తెరవెనుక సారథి ఆయనే..**

కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా వల్లభనేని వంశీ ప్రధాన అనుచరుడు కె.సతీష్ అక్రమ మైనింగ్ ఆగడం లేదు. తిరువూరు నియోజకవర్గంలోని కొండపరలో 28 ఎకరాల భూమిలో గ్రావెల్ తవ్వకాలు చేస్తున్నారు. దానికి గనుల శాఖ నుంచి ఎలాంటి అనుమతి లేదు. పర్యావరణ అనుమతులు కూడా లేవు. జగన్ జామానా నుంచి అప్రతిహతంగా మైనింగ్ జరుగుతోంది. కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా గత ఆరు నెలలుగా దర్జాగా మట్టి దోపిడీ సాగుతోంది. దీనికి కర్త, కర్మ, క్రియ సతీష్ అయితే, ఆయన్ను తెరవెనుక నడిపిస్తున్న సారథి టీడీపీ మంత్రినే. తిరువూరు నియోజకవర్గం కొండపర గ్రామంలో 28 ఎకరాల్లో అక్రమ మైనింగ్ చేస్తూ, నూజివీడు నియోజకవర్గం ముసునూరు మండలం చిల్లబోయినపల్లి గ్రామంలో మట్టితవ్వకాలు చేస్తున్నట్లుగా వాటికి ట్రాన్సిట్ పర్మిట్లు ఇప్పించారు. అంటే.. అక్రమంగా తవ్వుతున్నది కొండపరలో.. దానికి ట్రాన్సిట్ పర్మిట్లు చూపిస్తోంది చిల్లబోయినపల్లిలో. ఇటీవలి కాలంలో ఈ విషయం రచ్చకెక్కడంతో టీడీపీలోని కొందరు నేతలు అక్రమ మైనింగ్ వాహనాలను అడ్డుకొనే ప్రయత్నాలు చేశారు. గనుల శాఖ విజిలెన్స్ విభాగం కొన్ని వాహనాలను నిలిపివేసింది. రెవెన్యూ అధికారులు కొన్ని లారీలను సీజ్ చేశారు. వెంటనే సదరు మంత్రి రంగంలోకి దిగారు. 'ఆ లారీలు మా వాళ్లవే. వాటిని వదిలేయండి' అని రెవెన్యూ అధికారులకు మంత్రి నేరుగా ఫోన్ చేసి ఒత్తిడి చేశారు. 'అక్రమంగా మైనింగ్ చేసి తప్పుడు ట్రాన్సిట్‌లతో గ్రావెల్ సరఫరా చేస్తున్నారు.

ఇందులో వైసీపీ నేత కె.సతీష్ పాత్ర ఉంది. లారీలు ఆయనవే. గతంలో ఈ వాహనాలనే వైసీపీ మాజీ మంత్రి కోసం తిప్పారు' అని మంత్రికి రెవెన్యూ అధికారి వివరించారు. దీంతో మంత్రి అసంత ృప్తి వ్యక్తం చేశారు. 'వైసీపీ ఏమిటి? టీడీపీ ఏమిటి? ఆ లారీలు మా వాళ్లవే. అతను మా మనిషే. వైసీపీ అని ఎవరు చెప్పారు నీకు? లారీలు వదిలేయ్. ఇంకోసారి ఈ సమస్య రావొద్దు' అని మంత్రి తీవ్రంగా హెచ్చరించినట్లు తెలిసింది. దీంతో అధికారులు మట్టి మాఫియా లారీలను వదిలేశారు. దీంతో గనుల శాఖ అధికారులు జోక్యం చేసుకొని ఆ తర్వాత ఆరు లారీలను పట్టుకున్నారు. ఈ సారి అంతే. మంత్రి, ఆయన పేషీ జోక్యం చేసుకుని ఆ లారీలు వదిలేయాలని ఒత్తిళ్లు చేశారు. దీంతో గనుల విజిలెన్స్ అధికారులు కూడా ఆ లారీలను విడిచిపెట్టారు

## గ్రీన్ కో సోలార్ పార్క్ ప్రాజెక్టును సందర్శించిన పవన్ కల్యాణ్



ఇక, సీఎస్ఆర్ నిధుల ద్వారా సంస్థ పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని కోరుతున్నానని అన్నారు. పాఠశాలలు, సేంద్రియ సాగు, గోవుల సంతతి పెంచేందుకు పాటుపడాలని పిలుపునిచ్చారు

## చంద్రబాబు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు...

ఘటన జరిగి రోజులు గడుస్తున్నా బాధ్యులపై ఇంత వరకు కేసులు ఎందుకు నమోదు చేయలేదని రోజా ప్రశ్నించారు. ప్రమాదానికి కారణమైన వారిని ఇంకా కాపాడాలని ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం చూస్తున్నారని మండిపడ్డారు. భక్తుల ప్రాణాలకు వీరు విలువ ఇవ్వడం లేదని దుయ్యబట్టారు. వైకుంఠ ఏకాదశికి లక్షలాది మంది భక్తులు వస్తారని మీకు తెలియదా? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడు నెలలు అవుతోందని... టోకెన్ సిస్టంను మీరు ఎందుకు తీసేయలేదని రోజా ప్రశ్నించారు. టోకెన్ సిస్టం గురించి మాట్లాడుతూ ఇష్యూని డైవర్ట్ చేస్తున్నారని విమర్శించారు. పవన్ కల్యాణ్ చేస్తున్న వ్యాఖ్యలు ప్రజలను కన్ఫ్యూజ్ చేస్తున్నాయని అన్నారు. తప్పు చేసిన వాళ్లు ఎస్పీ, టీటీడీ ఈవో, అడిషనల్ ఈవో అని మీరే చెపుతున్నారని... వాళ్ల తాట ఎందుకు తీయడం లేదని రోజా ప్రశ్నించారు. అల్లు అర్జున్ కు మానవత్వం లేదని పవన్ కల్యాణ్ అన్నారని... 'గేమ్ ఛేంజర్' ఫంక్షన్ నుంచి తిరిగి వెళుతూ ఇద్దరు చనిపోతే వారి కుటుంబ సభ్యులను పవన్ కల్యాణ్ కనీసం పరామర్శించలేదని అన్నారు. తొక్కిసలాట ఘటనపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు నోరు విప్పలేదని విమర్శించారు. మంత్రి ఆనం చేసిన వ్యాఖ్యలు దిగజారుడుగా ఉన్నాయని అన్నారు.

## లాస్ ఏంజెలెస్ కార్చిచ్చు... రూ. 10 వేల కోట్ల విలాసవంతమైన భవంతి దగ్ధం

ఎగసి పడుతున్న మంటలు, పొగ అంతరిక్షంలో ఉన్న ఉపగ్రహాలకు కూడా కనిపిస్తున్నాయి. అత్యంత సంపన్నమైన నగరంగా పేరుగాంచిన లాస్ ఏంజెలెస్ ఇప్పుడు మరుభూమిని తలపిస్తోంది. పసిఫిక్ పాలిసేడ్స్ ప్రాంతంలో అత్యంత ఖరీదైన విలాసవంతమైన భవనాన్ని కార్చిచ్చు బుగ్గి చేసింది. ఆ భవనం విలువ దాదాపు 125 మిలియన్ డాలర్లు ఉంటుందని అంతర్జాతీయ మీడియా పేర్కొంది. అంటే మన కరెన్సీ ప్రకారం ఆ భవనం విలువ రూ. 10,375 కోట్లు. ఆ భవనంలో 18 పడక గదులు ఉన్నాయి. ఈ భవంతి లుమినార్ టెక్నాలజీస్ సీఈఓ ఆస్టిన్ రస్సెల్ ది. మరోవైపు, మొత్తం ఆస్తి నష్టం 150 బిలియన్ డాలర్లకు (రూ. 12.9 లక్షల కోట్లు) పెరగొచ్చని అక్యూవెదర్ సంస్థ అంచనా వేసింది. ఈ కార్చిచ్చు అమెరికా బీమా రంగంపై తీవ్ర ప్రభావం చూపించబోతోంది. బీమా రంగం కుదేలయ్యే పరిస్థితి నెలకొంది. జేపీ మోర్గాన్, మార్నింగ్ స్టార్ అంచనాల ప్రకారం బీమా సంస్థలకు 20 బిలియన్ డాలర్ల వరకు నష్టం రావచ్చని అంతర్జాతీయ మీడియా తెలిపింది.

## జాతీయ ఉపాధి సంక్షేమ పథకాలనుసద్వినియోగం చేసుకోండి,





**పిన్నాపురం,పెద్దనంతాపురం గ్రామాలలో మినీ గోకులం షెడ్లు ప్రారంభం,**

**శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చొరవతో**

**అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు**

**టిడిపి మండల అధ్యక్షుడు శివ ప్రసాద్ రెడ్డి,**

ఆత్మకూరు జనవరి 11 పల్లె వెలుగు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద అమలు అయ్యే సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకునే విధంగా ముందుకు రావాలని టిడిపి మండల అధ్యక్షుడు శివ ప్రసాద్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు వెంకటాపురం గ్రామ నాయకులు మహానంది రాజేంద్రరెడ్డి గ్రామ సర్పంచ్ మహానంది గంగాదేవి లు తెలిపారు. శనివారం మండల పరిధిలోని పిన్నాపురం గ్రామంలో జాబ్ కార్డు కలిగి ఉన్న అర్హులైన లబ్ధిదారురాలు లక్ష్మీదేవి కు మినీ గోకులం షెడ్ రూ.2.30 లక్షలతో మినీ గోకులం షెడ్డును ప్రారంభించారు. అనంతరం పెద్ద అనంతపురం గ్రామంలో మరో మినీ గోకులం షెడ్డును ప్రారంభించారు. ముందుగా లబ్ధిదారులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభోత్సవాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మండల అధ్యక్షుడు శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చొరవతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జాబ్ కార్డ్ కలిగి ఉన్న ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందించే విధంగా క ృషి చేస్తున్నారని కొనియాడారు ఆత్మకూరు మండలంలో మొత్తం 25 మినీ గోగులం షెడ్లు మంజూరు కాగా అందులో 6 పూర్తి కావడంతో ప్రారంభోత్సవాలు చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఏపీవో నాగమ్మ,పశుసంవర్ధక శాఖ ఏడి అరుణ, పంచాయితీ కార్యదర్శులు ప్రభాకర్, ఉపాధి హామీ పథకం సిసి మస్తాన్,టిడిపి సీనియర్ నాయకులు ఈశ్వర్ రెడ్డి,వెంకటరమణ, సిద్ధపల్లి మాజీ సర్పంచ్ గంగాధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కురవ శ్రీనివాసులు, మరియు పెదనంతపురం టిడిపి నాయకులు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## తిరుపతిలో ఓ వ్యక్తిపై చిరుతపులి దాడి

**తిరుపతి జూపార్క్ రోడ్ లో చిరుత కలకలం**

**సైన్స్ సెంటర్ వద్ద వ్యక్తిపై దాడి**

**తీవ్రంగా గాయపడిన వ్యక్తి**

ఆధ్యాత్మిక నగరం తిరుపతి శేషాచలం అడవులను ఆనుకుని ఉంటుందన్న సంగతి తెలిసిందే. తిరుపతి–తిరుమల కొండలపై వన్యప్రాణి సంచారం ఎక్కువగా ఉంటుంది. పలుసార్లు వన్య ప్రాణులు తిరుపతిలో జనావాసాల్లోకి వచ్చిన సంఘటనలు జరిగాయి. తాజాగా, తిరుపతిలోని జూపార్క్ రోడ్ లో చిరుతపులి కలకలం రేగింది. ఇక్కడి సైన్స్ సెంటర్ వద్ద చిరుతపులి ఓ వ్యక్తిపై దాడి చేసింది. ఆ వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. చిరుత బారినపడిన వ్యక్తిని టీటీడీ ఉద్యోగి మునికుమార్ గా గుర్తించారు. అతడు బైక్ పై వెళుతుండగా చిరుత దాడి చేసినట్టు తెలిసింది.




## రూ.6,700 కోట్ల బకాయిల విడుదలకు సీఎం ఆమోదం తెలిపారు: మంత్రి పయ్యావుల

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వివిధ వర్గాలకు గుడ్ న్యూస్ ప్రకటించిన సంగతి తెలిసిందే. విద్యార్థులు, పోలీసులు, ఉద్యోగులు, చిరు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపులు జరపాలని కీలక నిర?యం తీసుకున్నారు. చంద్రబాబు సంక్రాంతి నేపథ్యంలో నేడు అత్యవసరంగా ఆర్థిక శాఖ సమీక్ష నిర్వహించారు. ఈ కీలక సమావేశం కోసం రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ హుటాహుటిన అనంతపురం నుంచి విజయవాడకు చేరుకున్నారు.

పెండింగ్ బిల్లుల స్టేటస్ ను మంత్రి పయ్యావుల సీఎం చంద్రబాబుకు వివరించారు. ఉన్న నిధులను బిల్లుల రూపంలో చెల్లించేస్తే... ఇబ్బందులు వస్తాయని అధికారులు చెప్పారని, అయినప్పటికీ చంద్రబాబు బకాయిలు చెల్లించాలని నిర?యం తీసుకున్నారని, మొత్తంగా రూ. 6700 కోట్ల విడుదలకు ఆదేశించారని పయ్యావుల వెల్లడించారు. "వివిధ వర్గాలకు చెల్లించాల్సిన రూ. 6,700కోట్ల రూపాయల నిధుల విడుదలకు సీఎం ఆమోదం తెలిపారు. సంక్రా%శీ%తి కానుకగా విద్యార్థులు, పోలీసులు, ఉద్యోగులు, చిరు కాంట్రాక్టర్లకు ఈ మొత్తం బకాయిలు చెల్లిస్తున్నాం. ఉద్యోగులకు జీపీఎఫ్ కింద రూ.519 కోట్లు, పోలీసులకు సరెండర్ లీవ్ బకాయిల్లో ఒక ఇన్ స్టాల్ మెంట్ కింద రూ. 214 కోట్లు, సీపీఎస్ కు సంబంధించిన రూ. 300 కోట్లు, టీడీఎస్ కింద రూ. 265 కోట్లు చెల్లిస్తున్నాం. ఉద్యోగులకు మొత్తంగా రూ. 1,300 కోట్లు విడుదల చేస్తున్నాం.

ఆరున్నర లక్షల మంది విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్ మెంట్ బకాయిలు రూ.788 కోట్లు విడుదల చేస్తున్నాం. చిరు కాంట్రాక్టర్లు రూ. 10 లక్షల లోపు బిల్లులు ఉన్న 26 వేల మందికి లబ్ధి చేకూరేలా రూ.586 కోట్లు విడుదల చేస్తున్నాం. అమరావతి రైతులకు కౌలు బకాయిలు రూ. 241 కోట్లు చెల్లిస్తున్నాం.

చిరు వ్యాపారులు 6 వేల మందికి లబ్ధి చేకూరేలా రూ. 100 కోట్లు, ఎన్టీఆర్ వైద్య సేవకు రూ. 500 కోట్లు, విద్యుత్ శాఖకు రూ. 500 కోట్లు విడుదల చేస్తున్నాం. జగన్ చేసిన రూ. 10 లక్షల కోట్ల అప్పును తీర్చి రాష్ట్రాన్ని అభివ ృద్ధి పథంలో నడిపేలా సీఎం ఆలోచనలు ఉన్నాయి. ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటూ నడవాల్సిన వ్యవస్థ ఎక్కడా ఆగకుండా జాగ్రత్త పడుతున్నాం. పడిపోయిన రాష్ట్రాన్ని పరుగులు పెట్టించే దిశగా సీఎం పని చేస్తున్నారు" అని పయ్యావుల వివరించారు



# అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు..




## ముగ్గుల పోటీలను ప్రారంభించిన పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ సాయి ప్రణీత్...

**ఆత్మకూరు జనవరి 11పల్లె వెలుగు** ఆత్మకూరు మండలం పట్టణంలోని జి పుల్లారెడ్డి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తుగా శనివారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు ఈ సంక్రాంతి సంబరాలలో ముగ్గుల పోటీలను పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ సాయి ప్రణీత్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ ముగ్గుల పోటీలలో గౌతమ్ హై స్కూల్ పుల్లారెడ్డి స్కూల్ ఉపాధ్యాయినీలు పోటాపోటీగా 50 మందికి పైగా పాల్గొన్నారు . ఈ ముగ్గులను ఫైనల్ గా పరిశీలించి జడ్జిమెంట్ ఇవ్వడం జరిగింది వీటిలో పుల్లారెడ్డి స్కూల్ ఉపాధ్యాయినీలు మొదటి బహుమతి అక్కమ్మ కి రాగా రెండవ బహుమతి శారద అలాగే మూడవ బహుమతి సరస్వతి దక్కించుకున్నారు అలాగే గౌతమ్ హై స్కూల్ ఉపాధ్యాయినీలు మొదటి బహుమతి లీలావతి, రెండవ బహుమతి మనీషా, మూడో బహుమతి నాగమణిలు, దక్కించుకున్నారు, వీరికి బహుమతులను అందజేశారు, అలాగే పాల్గొన్న వారికి కూడా కన్సోలేషన్ బహుమతులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పుల్లారెడ్డి స్కూల్ హెడ్మాస్టర్ చాంద్ బాషా గౌతమ్ హై స్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాసులు అధిక సంఖ్యలో ఉపాధ్యాయినీ లు, విద్యార్థినీలు పాల్గొన్నారు.





# కొప్పుల కు "తెలుగు కీర్తి" పురస్కారం..



**నంద్యాల ప్రతినిధి. జనవరి 11.పల్లె వెలుగు** :నంద్యాలకు చెందిన రచయిత కొప్పుల ప్రసాద్ కు "తెలుగు కీర్తి" జాతీయ ప్రతిభ పురస్కారం వరించింది. సాహిత్య రంగంలో చేస్తున్న సేవలకు, తెలుగు భాషాభివ ృద్ధికి, సాహిత్యానికి నిరంతరం చేస్తున్న క ృషిని గుర్తించి ఈ పురస్కారాన్ని కత్తిమండ ప్రతాప్ ఆధ్వర్యంలోని శ్రీ శ్రీ కళావేదక వారు జనవరి 21వ తేదీన విజయవాడలో తెలుగు భాష తెలుగు, సంస్క ృతి తెలుగు వైభవం, తెలుగు సాహిత్యం, తెలుగు కళల పరిరక్షణ కోసం నిరంతరంగా సాహిత్య సాంస్క ృతిక సామాజిక కార్యక్రమాలలో ప్రభంజనం స ృష్టిస్తున్న శ్రీశ్రీ కళావేదిక మరియు తెలుగు అసోసియేషన్ అప్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఫోరం, వరల్డ్ పోయెట్రీ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందిస్తారు. సాహితీ మిత్రులు, అంతర్జాతీయ శాస్త్రవేత్త రవీంద్రనాథ్, డాక్టర్ రవిక ృష?, డాక్టర్ సహదేవుడు అన్నెం శ్రీనివాసరెడ్డి,నరేంద్ర, నీలం వేంకటేశ్వర్లు,రఫీ,అభినందనలు తెలిపారు.

## మంత్రాలయంనియోజకవర్గంలో మండలాల అధ్యక్షుల నియామకం



**పల్లె వెలుగు (ప్రతినిధి)** మంత్రాలయం నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు అధ్యక్షులను నియమించాలన్న అధిషా'నం ఆదేశాలతో మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి మంత్రాలయం మండలం వైసీపీ అధ్యక్షుడిగా భీమిరెడ్డిని, పెద్దకడుబూరు మండలం అధ్యక్షుడిగా రామ్మోహన్ రెడ్డిని, కోసిగి మండలం అధ్యక్షుడిగా బెట్టన్నగౌడుని, కౌతాళం మండలం అధ్యక్షుడిగా ప్రహ్లాదాచారిని నియమించినట్లు ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి పేర్కొన్నారు.

# గ్రామీణ అభివృద్ధి సీఎం చంద్రబాబు గారి మొదటి ధ్యేయం





## మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ గారు

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు:-** మంత్రాలయం నియోజకవర్గం పెద్దకడుబురు మండలంలో నాగలాపురం మరియు కౌతళం మండలం రాజ్ నగర్ లో కొత్తగా నిర్మించిన గోకుల షెడ్లను ప్రారంభించిన మంత్రాలయ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి గారు మరియు కౌతాళం మండల నాయకులు చూడి ఉలిగయ్య గారు, నరవ రమాకాంత్ రెడ్డి గారు,%బూజ% చైర్మన్ టిప్పు సుల్తాన్ గారు, బసలదొడ్డి ఈరన్న గారు,అనంతరం ఇంచార్జ్ గారు,మాట్లాడుతూ మంత్రాలయం నియోజకవర్గ పరిధిలో ఈరోజు రైతుల అభివ ృద్ధి ద్యేయంగా సీఎం చంద్రబాబు గారు ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ ఫండ్స్ నుండి గోకుల షెడ్డు అనె గొప్ప కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా మొదలుపెట్టి రైతులకు మరియు పాడి పరిశ్రమల పంటలకు స్వేచ్ఛని మరియు ఉపాధిని కల్పిస్తున్న ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వ సీఎం చంద్రబాబు నాయుడు గారికి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్న అంటూ రాఘవేంద్ర రెడ్డి గారు మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో రెండు మండలాల అధికారులులు ఎంపీడీఓలు,%ూూూ% లు , వెటర్నిటీ డాక్టర్స్ మరియు పెద్దకడుబుర్ కుటమి మండల నాయకులు బీజేపీ పురోషోత్తం గారు మరియు హనుమయ్య గారు,గోపాల్ రెడ్డి గారు మరియు కౌతాళం మండల నాయకులు సతీష్ నాయుడు గారు, వెంకటపతి రాజు గారు,అడివప్ప గౌడ్ గారు,జనసేన రామాంజులు గారు,మండల మరియు పెద్ద ఎత్తున కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## స్వరాజ్యం కోసం వడ్డే ఓబన్న చేసిన సేవలు అందరూ గుర్తించుకోవాలి..

### ఎం.పి బస్తిపాటి నాగరాజు



**కర్నూలు పల్లె వెలుగు....**స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకమైన పాత్రను పోషించి స్వరాజ్యం కోసం స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న చేసిన సేవలను ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు పేర్కొన్నారు.. వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆయన నగరంలోని తన కార్యాలయంలో ఓబన్నకు నివాళు లర్పించారు.. ఈ సందర్భంగా ఎం.పి మాట్లాడుతూ మొదటి తరం స్వాతంత్ర్య సమరయోధుడుగా పేరుగాంచిన వడ్డే ఓబన్న స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి సైనిక అధ్యక్షుడిగా పని చేస్తూ, రైతులపై బ్రిటిష్ వారు విధించిన పన్నులకు వ్యతిరేకంగా 1845లో నిర్వహించిన ఉద్యమం లో కీలక పాత్ర పోషించారన్నారు. తొలి నుండి వడ్డే ఓబన్న పేద రైతుల, గ్రామస్తుల హక్కులను కాపాడడానికి వారికి న్యాయం చేయాలని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ప్రతిఘటించి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం అనేక పోరాటాలు చేశారని కొనియాడారు... వడ్డే ఓబన్న చేసిన పోరాట పటిమను భవిష్యత్తు తరాల వారికి తెలిచేయాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఆయన జయంతిని అధికారంగా నిర్వహిస్తుందని ఎం.పి తెలిపారు...

# రోడ్లపైన, కాలువల్లో చెత్త వేస్తే జరిమానాలు విధించండి.





## కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 12పల్లె వెలుగు.** లినగరంలో ఎవరైనా రోడ్లపైన, మురుగు కాలువల్లో చెత్త వేస్తే జరిమానాలు విధించాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య హెల్త్, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం తెల్లవారుజాము నుండి నగరంలోని చిన్న బజారు వీధి, ఆకుతోట వీధి, నాదముని వీధి, కొత్త వీధి, కోటకొమ్మల వీధి, తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులను, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులను ఆరోగ్య శాఖ, ఇంజినీరింగ్ అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. చెత్త తీసుకెళ్లే వాహనం ఎన్ని గంటలకు వస్తుంది? మురుగు కాలువల్లో చెత్త తొలగిస్తున్నారా? నీరు ఏ సమయంలో సరఫరా చేస్తున్నారు? నీటి సాంద్రత పరీక్షలు చేస్తున్నారా? అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. చిన్న బజారు వీధిలో దుకాణాల ముందు చెత్త వేసి ఉండడం చూసి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దుకాణాలు మూసిన తరువాత వేస్తున్నారని సిబ్బంది చెప్పగా, జరిమానాలు విధించాలని అన్నారు.

లిఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఎవరైనా రోడ్లపైన, కాలువల్లో చెత్త వేస్తే వారిని గుర్తించి జరిమానాలు విధించాలని అన్నారు. పలు చోట్ల మురుగు కాలువల్లో చెత్త తొలగించలేదనే ఫిర్యాదులు వస్తున్నాయని, సిబ్బంది పరిశీలించి శుభ్రం చేయాలని అన్నారు. దుకాణాల ముందు చెత్త వేస్తున్న వారికి జరిమానాలు విధించి, చెత్త బుట్టలు ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి రోజూ వాహనాలు నిర్దిష్ట సమయంలో వాహనాలు వెళ్లేలా చూడాలని అన్నారు. ప్రతి రోజూ నీటి సాంద్రత పరీక్షలు చేసి, నీటిని సరఫరా చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో పిర్యాదు చేసిన వారిని స్వయంగా కమిషనర్ కలసి సమస్యలకు పరిష్కార మార్గం చూపారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, మేస్త్రి లు, అన్నారు.

## ఆహార నాణ్యతపై కమిషనర్ ఆరా



**కర్నూలు పల్లె వెలుగు.......** కొండారెడ్డి బురుజు సమీపంలోని అన్న క్యాంటీన్‌లో ఆహార నాణ్యతను నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, క్యాంటీన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కమిషనర్ నిర్వాహకులకు సూచించారు. పేద ప్రజలకు ప్రభుత్వం రూ.5 కే నాణ్యమైన భోజనం అందిస్తుందని, దీనిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.



# స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న పోరాట స్ఫూర్తిమరువలేనిది






## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు పల్లె వెలుగు** .....స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న పోరాట సూర్తీ మరువలేనిదని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.. శనివారం స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా కలెక్టరేట్ లోని కానారేన్స్ హాల్ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కలెక్టర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను జనవరి 11న అన్ని జిల్లా కేంద్రాల్లో ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు..

వడ్డే ఓబన్న నంద్యాల జిల్లాలోని సంజామల మండలం నొస్సం గ్రామానికి చెందిన వడ్డే సుబ్బయ్య, సుబ్బమ్మ దంపతులకు 1807 జనవరి 11న జన్మించారన్నారు.. శిస్తుల వసూలు విషయంలో బ్రిటీష్ ఈస్టు ఇండియా కంపెనీ అధికారులకు, రేనాటి పాలెగాళ్లకు మధ్య ప్రారంభమైన ఘర్షణల సందర్భంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరాటంలో వడ్డే ఓబన్న సైన్యాధ్యక్షుడిగా పనిచేశారని కలెక్టర్ తెలిపారు. ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి ముందే బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి తో కలిసి వడ్డే ఓబన్న వీరోచితంగా పోరాడారన్నారు.. సమాజ హితం కోసం వడ్డే ఓబన్న చేసిన సేవలు మరువలేనివని, వారి పోరాట సూర్తీని భవిష్యత్ తరాలకు తెలియాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు..సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి వెంకటేశ్వర్లు, వడ్డే కులమునకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ని మర్యాదపూర్వకంగా కలిసిన ... కర్నూలు జిల్లా ఎస్పీ



**కర్నూలు పల్లె వెలుగు** ...గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కర్నూలు జిల్లా, ఓర్వకల్లు వద్ద ఏర్పాటు చేసిన అల్ట్రా మెగా సోలార్ పార్క్, ప్రపంచంలోనే మొదటిది , పెద్దది అయిన గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ ఏరియల్ వ్యూ సందర్శనకు విచ్చేశారు. ఈ సందర్భంగా శనివారం కర్నూలు ఎయిర్పోర్టులో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ని కర్నూల్ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛ%శీ% అందజేశారు. ఉప ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను, భద్రతను జిల్లా ఎస్పీపరిశీలించారు. పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు.



# కోడిపందాలు, పేకాట మరియు ఇతర జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు..

## కర్నూల్ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపీఎస్

**కర్నూలు పల్లె వెలుగు** .....సంక్రాంతి పండగను పురస్కరించుకొని జిల్లాలోని పట్టణాలు, గ్రామాలు, శివార్లు మరియు ఇతర ప్రాంతాల్లో కోడి పందాలు,పేకాట వంటి జూదాలు నిర్వహించడం నిషేధమని, ఎవరైనా కోడి పందేలు, జూదాలు ఆడినా, ప్రోత్సహించినా మరియు సాంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని కర్నూల్ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపీఎస్ శనివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు. జిల్లాలో కోడి పందేలు, జూదాలు తదితర అసాంఘిక కార్యకలాపాల కట్టడికి పోలీసు అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. సాంప్రదాయ క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చి సంక్రాంతి జరుపుకోవాలని, సాంప్రదాయ సంక్రాంతి క్రీడా పోటీలు ప్రజల్లో సహ ృదావే వాతావరణం పెంపొందిస్తాయన్నారు.

జిల్లాలో ఎవరైనా కోడి పందేలు నిర్వహించినా, పందేల నిర్వహణకు స్థలాలు , భూములు ఇచ్చినా, జూద క్రీడలు నిర్వహించిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కొందరు యువకులు జూదాలకు బానిసలై కేసుల్లో ఇరుక్కొని తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. ఉద్యోగాలు పొందే సమయములో, పాస్ పోర్ట్ పొందే సమయాలలో ఈ కేసులు అడ్డంకిగా మారి యువత యొక్క జీవితాలు అధోగతి పాలవుతాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా కోడి పందెం, జూదం మరియు ఇతర అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లుగా తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ - 100 కు గాని,



డయల్ 112 కు గాని లేదా పోలీసు కంట్రోల్ రూమ్ వాట్సాప్ నంబర్ 7777877722 కు సమాచారాన్ని అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తెలియజేశారు.

# ఆత్మ రక్షణకు విద్యగా కరాటే సాధన చేయండి

## - డాక్టర్ హరికిషన్ , కర్నూలు జిల్లా ఒలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి అవినాష్ శెట్టి



**కర్నూలు పల్లె వెలుగు** ...విద్యార్థులు క్రమం తప్పకుండా ప్రతిరోజు కరాటే చేయడం ద్వారా ఆత్మ రక్షణకు ఉపయోగపడుతుందని

విద్యావేత్త డాక్టర్ హరికిషన్ అన్నారు. శనివారం నగర శివారు ప్రాంతంలోని మారుతీ నగర్ ఆదర్శ విద్యా మందిర్ హై స్కూల్ నందు ఏబి మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో జరిగిన బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ ను కర్నూలు జిల్లా ఒలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి అవినాష్ శెట్టి తో కలిసి డాక్టర్ హరికిషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం చిన్నారులు కెరాటే సాధన చేయడం ద్వారా మానసికంగా, శారీరకంగా ఉల్లాసంగా ఉంటారని అన్నారు. ఆత్మ రక్షణ కు కరాటే అవసరం అని అన్నారు.అనంతరం మారుతీ నగర్ 19 వార్డ్ ఇంచార్జి రమేష్ యాదవ్, శ్రీనివాసులు రెడ్డిలు పాల్గొని క్రీడాకారులకు వివిధ బెల్ట్స్, ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర రిగ్ ఫైట్ సెక్రటరీ అబ్దుల్లా,కరాటే శిక్షకులు ఫయాజ్, ఖాజా,షారకు, చంద్ర పాల్గొన్నారు బ్లాక్ బెల్ట్ సాధించిన జె. మహమ్మద్ గౌస్, చైత్ర, చైతన్య లక్ష్మి, విద్యారులను అతిథులు ప్రతేకంగా అభిన్నదించారు.

# ఘనంగా ఆత్మకూరు పట్టణంలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలు,




**ఆత్మకూరు జనవరి 11 పల్లె వెలుగు**

స్వతంత్రసమరయోధులు శ్రీ వడ్డే ఓబన్న గారి 218వజయంతి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025 నుండి శ్రీ వడ్డే ఓబన్న జయంతి ఘనంగా నిర్వహించారు, నిర్వహించడంజరిగింది. ఈ సందర్భంగా గుంజ నాగరాజు మాట్లాడుతూ వడ్డే ఓబన్న గారు 11-జనవరి 1807 న నద్యాల జిల్లా సంజమల మండలం నొస్సం లో జన్మించి దళారి గా పని చేసి బ్రిటిష్ ప్రభుత్వం దళారి జీత బత్యాలను రద్దు చేసిన తరువాత, బ్రిటిష్ ప్రభుత్వం రైతులమీద అధిక పన్నులు వసూలు చేస్తూ ప్రజలను ఇబ్బంది పెట్టే సమయంలో 9000 మంది సైన్యం తో ఉయ్యాల వాడనరసింరెడ్డినేత ృత్వంలో సైన్యాధ్యక్షుడు గా ముందు ఉండి బ్రిటిష్ వారి మీద పోరాటం సాగించారని,కోవెలకుంట్లతహసిల్దార్.కార్యాలయం పై ఖజానా పై దాడి చేసి , పీడిత రైతులకు పంచి పెట్టారని తెలియజేశారు. దీనితో బ్రిటిష్ అధికారులు తిరుగుబాటుదారులపై పోరు ప్రకటించారనీ.

ఆ తరువాత ఎన్నో యుద్ధాలలో పాల్గొని 39 సంవత్సరాలలో 06-10-1846 న వీర మరణం పొందారని కొనియాడారు. ఆయన పోరాట పటిమను గుర్తు చేసుకుంటూ సూర్తీ గా యువతలో చైతన్యం రావాలనిచెప్పుకొచ్చారు.

అఖిల భారత వడ్డే ఓబన్న సేవ సమితి టౌన్ అధ్యక్షుడు చంద్రగిరి మల్లికార్జున శ్రీ వడ్డే ఓబన్న జయంతి నీ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించినందుకుప్రభుత్వానికిధన్యవాదాలుతెలిపారు. ఈకార్యక్రమంలోసంపంగిఆంజనేయులు,సంపంగివెంకటేశ్వర్లు,సంపంగి క ృష?, సంపంగి దరగయ్య, వల్లేపు మల్లికార్జున , చంద్రగిరి దుర్గరాజు, గుంజ పెద్ద రాజు, దేరంగుల శివ, వల్లెపు హరి క ృష?, దేరంగుల సుబ్బరాజు, కరివెన మద్దిలేటి,గుంజ వెంకటేశ్వర్లు, గుంజ నాగేశ్వరావు , సంపంగి వెంకట రమణ,రాధ, దాసమ్మ, శోభ,బాలమ్మ, తదితరులుపాల్గొన్నారు

# కర్నూలు జిల్లా పర్యటనకు విచ్చేసిన, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, ఓర్వకల్లు ఎయిర్పోర్టో స్వాగతం పలికిన కోడుమూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి ,

**కర్నూలు పల్లె వెలుగు** ....కర్నూలు జిల్లా పర్యటనకు విచ్చేసిన, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, ఓర్వకల్లు ఎయిర్పోర్టో స్వాగతం పలికిన కోడుమూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి , మరియు ఎమ్మిగనూరు శాసనసభ్యులు జయ నాగేశ్వర్ రెడ్డి కర్నూల్ పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు , అనంతరం ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి డిప్యూటీ సీఎంకు నియోజకవర్గం లోని సమస్యలను ఎదుర్కొంటమని వాటిని పరిష్కరించే పరిష్కరించాలని తెలియజేశారు. కోడుమూరు నియోజకవర్గం అభివ ృద్ధి పథంలో నడిపించేందుకు క ృషి చేస్తామని ఆయన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు హామీ ఇచ్చారు.మరియు గ్రీన్ కో ప్రాతినిధులు,మరియు తదితరులు.



# నంద్యాల ప్రభుత్వాసుపత్రి, వైద్య కళాశాలలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికుల మూడు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి - సీఐటీయూ

**నంద్యాల రూరల్, జనవరి 11, పల్లె వెలుగు**

నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి మరియు నంద్యాల వైద్య కళాశాలలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికుల మూడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి వి, బాల వెంకట్ ఏపీ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా నాయకులు ప్రసాద్ లు డిమాండ్ చేశారు. శనివారం

నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి మరియు నంద్యాల వైద్య కళాశాలలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు మూడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి లో ఉన్నటువంటి ఇన్చార్జి సూపర్డెంట్ కు శానిటేషన్ కార్మికులతో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ కార్మికులకు నెలనెలా వేతనాలు ఇవ్వకుండా చాలా ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు.మూడు నెలల నుండి జీతాలు ఇవ్వకుంటే ఏ రకంగా ఇల్లు గడవాలో అధికారులే చెప్పాలని,ఏరకంగా డ్యూటీలు చేయాలో అధికారులు చెప్పాలని వారు అన్నారు.గత మూడు నెలలుగా వేతనాలు లేకపోవడం వల్ల శానిటేషన్ కార్మికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇంటి అద్దెలు కట్టలేక పిల్లల స్కూల్ ఫీజులు కట్టలేక పూట గడవక చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కనీసం డ్యూటీలకు రావాలంటే ఆటో చార్జీలు కూడా లేనటువంటి పరిస్థితి కార్మికులు ఎదుర్కొంటున్నారని అన్నారు.అధికారులకు కాంట్రాక్టర్లకు ఎన్నిసార్లు విన్నవించుకున్న ప్రతిసారి ఐదు నెలలు నుండి మూడు నెలల వరకు వేతనాలు పెండింగ్లో ఉంటున్నాయని, ఇది పునరావతం కాకుండా చూడాలని అన్నారు. అలాగే ఇప్పటినుండి అయినా ఏ నెలకి ఆ నెల వేతనాలు పడేలాగా చూడాలని అలాగే వారికి ఈఎస్ఐ పిఎఫ్ ఏ నెలకానెల స్లిప్పులు ఇచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు.




అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఇన్చార్జి సూపర్డెంట్ డాక్టర్ ఆనందరావు కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఆనందరావు మాట్లాడుతూ మీ వేతనాలు వెంటనే విడుదల చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గురు స్వామి, చెన్నయ్య, మద్దిలేటి, శివకుమార్, లక్ష్మీదేవి, నాగలక్ష్మి, కుమారి, రాజు లతోపాటు శానిటేషన్ కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు..





## వడ్డే ఓబన్న కు నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

**ఏలూరు, చీఫ్ బ్యూరో జనవరి 11 పల్లె వెలుగు** స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న 218 వ జయంతి వేడుకలు ఏలూరు జిల్లా కలెక్టరేట్ గౌతమి సమావేశ మందిరంలో శనివారం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముందుగా జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి ,జాయింట్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ చరిత్రలో వడ్డే ఓబన్న జాతికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. వీరి సేవలను గుర్తించి రాష్ట్రప్రభుత్వంతొలి సారిగా అధికారికంగాజయంతి వేడుకలునిర్వహించుకోవడం శుభపరిణామం అని అన్నారు. వడ్డే ఓబన్న త్యాగాలు భావి తరాలకు సూర్తిదాయ కమన్నారు. ఆనాడు వడ్డే ఓబన్న బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజల కోసం చేసిన పోరాటంలో ముఖ్య భూమిక పోషించారని తెలిపారు. 1857 లో జరిగిన స్వాతంత్ర ఉద్యమానికి ముందు భారతదేశంలోని బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన ప్రతిఘటనలో వడ్డే ఓబన్న కీలకపాత్రవహించారని పేర్కొన్నారు. పేద రైతుల హక్కులను కాపాడడానికి, ముఖ్యంగారైతులపైఅధికపన్నులు విధించడం పట్ల బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించిన యోధుడన్నారు. వడ్డే ఓబన్న ప్రజల కోసం రైతుల కోసం బ్రిటిష్ పాలన కు వ్యతిరేకంగా చేసిన త్యాగం ,దేశభక్తి, ధైర్యం ప్రజల హ ృదయాలలో నిలిచిపోయిందని ఆయన జాతికి చేసిన సేవలు మరువరానివని అన్నారు.

కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, జిల్లా బి.సి. సంక్షేమ అధికారి ఆర్.వి. నాగరాణి, బి. సి. కార్పొరేషన్ ఈడీ ఎన్. పుష్పలత,డీ ఈఓ వెంకటలక్ష్మమ్మ, పశుసంవర్ధ శాఖ జాయింట్ డైరెక్టర్ గోవిందరావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి నాంచారయ్య, కలెక్టరేట్ సిబ్బంది ప్రభూతులు పాల్గొన్నారు

# పార్టీని నమ్ముకున్న వారికే పదవులు

## పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి



**కర్నూలు పల్లె వెలుగు** ... పార్టీని నమ్ముకున్న వారికే పదవులు వస్తాయని వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు . అనంతరం కాటసాని రాంభూపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కర్నూలు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గా నియమితులైన ఏ.అశోక్ వర్ధన్ రెడ్డి మరియు వైఎస్ఆర్సీపీ కల్లూరు మండల అధ్యక్షులుగా నియమితులైన వై. రామక ృష్ణా?రెడ్డి శనివారం నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సత్కరించారు. మాకు ఇచ్చినటువంటి ఈ బాధ్యతలను కనబడతవద్దంగా నెరవేరుస్తామని వారు మాజీ ఎమ్మెల్యేకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పర్ల గ్రామ నాయకులు మాజీ జడ్పీటీసీ సుంకన్న, వైఎస్ఆర్సీపీ నాయకులు శ్రీధర్ రెడ్డి,మరియు సర్పంచ్ శేఖర్, యేసు,హరి,తిక్కన్న మరియు పుసులూరు గ్రామ నాయకులు పాల్గొన్నారు....



# కొత్తపల్లి గ్రామంలో గోకులం షెడ్లను ప్రారంభించిన తాతిరెడ్డి తులసి రెడ్డి



**నంద్యాల ప్రతినిధి. జనవరి 11. పల్లె వెలుగు** నంద్యాల మండలం కొత్తపల్లె టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, తాతిరెడ్డి తులసి రెడ్డి సీనియర్ న్యాయవాది నంద్యాల స్థానిక కొత్తపల్లి గ్రామంలో రెండు లక్షల 4 వేలు లతో రూపు దిద్దిన రెండు గోకులం షెడ్లను ఏర్పాటు చేయడం జరిగింది తులసి రెడ్డి రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, పదవికి ప్రమాణస్వీకారం చేసిన రోజు నుంచి ప్రతినిత్యం రైతులకు సహాయ సహకారాలు అందిస్తూ రైతులకు అండగా నిలుస్తున్నారు అయితే గోకులం షెడ్లను తులసి రెడ్డి ప్రారంభించారు .ఈ సందరరేగా రైతులు మాట్లాడుతూ మా గ్రామంలో పశువులకు షెడ్యూల్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని రైతు బాంధవుడు తులసి రెడ్డి సహకారంతో ఈరోజు రెండు చెట్లను ప్రారంభించడం జరిగిందని రైతులు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందరరేగా తులసి రెడ్డి మాట్లాడుతూ కొత్తపల్లి గ్రామంలో ఒక్కొక్క షెడ్డు 2 లక్షల 40 వేలతో ఏర్పరచడం జరిగిందని ఈరోజు రెండు గోకుల షెడ్లను ప్రారంభించడం ఈ కార్యక్రమంలోసుగుణ కుమారి ఎంపీడీవో గీతా వాణి పంచాయతీ సెక్రెటరీ పాల్గొనడం జరిగింది టిడిపి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మరిన్ని సేవా కార్యక్రమంలోను చేయడం జరుగుతుందని తెలిపారు .ఈ సందరరేగా రైతులు ఘనంగా సత్కరించారు.



# పేదల సమస్యలపై అలుగుపెరుగని పోరాటం

## -సిపిఐ





**మహానంది. జనవరి 10 . పల్లె వెలుగు** : సిపిఐ శత జయంతి ఉత్సవాల సందరరేగా మహానంది మండలం అబ్బీపురం గ్రామ గిరిజన కాలనీ శాఖలోపార్టీ పతాకావిష్కరణ సిపిఐ మండల కార్యదర్శి ఆర్.సామేలు ఆవిష్కరణ చేయగా సిపిఐ శాఖ కార్యదర్శి లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు వెంకటేష్ లను సిపిఐ మండల సహాయ కార్యదర్శి. తుపాకుల వెంకటేశ్వర్లు మహేశ్వరమ్మ శాలువా కప్పి సన్మానం చేయడం జరిగింది.అనంతరం గ్రామంలోని గిరిజన కాలనీలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న. అబ్బీపురం గ్రామ సర్పంచ్. శ్రీలక్ష్మి. టిడిపి మహానంది మండల అధ్యక్షుడు. ఉల్లి మధు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు. లక్ష్మీదేవి. సిపిఐ జిల్లా సమితి సభ్యులు హరినాథ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందరరేగాపై నాయకులు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పేదల సమస్యలపై అలుగుపెరుగని పోరాటం నిర్వహించి ప్రజలకు లక్షలాది ఎకరాలు భూ పోరాటాల ద్వారా భూములను ఇప్పించిన ఘనత దక్కుతుందనిఅన్నారు.మహానంది మండలంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో శ్రీనగరం,అల్లినగరం,పుట్టుపల్లె,అయ్యన్ ,ఆరుగ,బుక్కాపురం. అబ్బీపురం గ్రామాలలో ప్రభుత్వ భూములను ఇళ్ల స్థలాలకు ఇప్పించి గ్రామాలను ఏర్పాటుచేసిన ఘనత సిపిఐ పార్టీకి దక్కుతుందని. అబ్బీపురం గ్రామ గిరిజన కాలనీ ఏర్పడి దశాబ్దాలు కావస్తున్న ఏమాత్రం అభివ ృద్ధికి నోచుకోలేదని ఇప్పటికైనా ఆత్మకూరు శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి గ్రామ సర్పంచ్ మండల తెలుగుదేశం నాయకులు గ్రామములో పర్యటించి గిరిజన స్థితిగతులను ఇబ్బందులను గుర్తించి గమనించాలని వారికి కనీసం మౌలిక వసతులు కల్పించేందుకు నిధులు కేటాయించేందుకు క ృషి చేయాలని అన్నారు.అనంతరం ముగ్గుల పోటీలో గెలిచిన విజేతలకుబహుమతి ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు లక్ష్మీదేవి. గ్రామానికి చెందిన గిరిజన కుటుంబాలు నాయకులు పాల్గొన్నారు.



# అనారోగ్యంతో రామచంద్రపురం తలారి మృతి





**దొర్నిపాడు జనవరి 11 పల్లె వెలుగు న్యూస్** దొర్నిపాడుమండలంలోని బురారెడ్డిపల్లి గ్రామానికి చెందిన తలారి తోట శేఖర్ తలారిగా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో శనివారం మ ృతి చెందారు మ ృతి వార్త తెలుసుకున్న రెవెన్యూ సిబ్బంది శేఖర్ పార్తివ దేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందరరేగా జూనియర్ అసిస్టెంట్ గోవిందు మాట్లాడుతూ రెవిన్యూ శాఖలో విధులు నిర్వహించేంతకాలం అందరితో కలిసి మెలిసిఉండి పనులు చేశాడని ఆయన అన్నారు శేఖర్ మరణించడం చాలాబాధాకరమని రెవెన్యూ సిబ్బంది ఆయన అన్నారు ప్రభుత్వం నుండి ఆయన కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తంఆర్థిక సహాయంగా 25 వేల రూపాయలు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు అనంతరం దొర్నిపాడు తలార్ల సంఘం నుండి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది వీఆర్వోలు తలారులు పాల్గొన్నారు

# చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయాలి.

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్



**కర్నూలు పల్లె వెలుగు** .....ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేకమైనటువంటి హామీల ఇచ్చి ఇప్పుడు ఏవో సాకులు చూపించి అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని తక్షణమే అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆంధ్ర ప్రదేశ్ ఇన్చార్జ్ సూర్యం డిమాండ్ చేశారు . అనంతరం ఉమ్మడి కర్నూలు పార్టీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందరరేగా మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు అనేకమైన ఉచిత హామీలు ఇచ్చి ఇప్పుడు ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేదని ప్రజలను మోసం చేస్తున్నాడు నిరుద్యోగ భ ృతి, అమ్మఒడి,రైతులకు పెట్టుబటి సహాయం,మహిళలకు నెలకు 1500 రూపాయలు,ఉచిత బస్ ప్రయాణం ఏటా డీఎస్సీ తదితరులు హామీలు వాటిని ప్రభుత్వం విస్మరించిందని హామీలు అమలు అయ్యేవరకు ఉద్యమాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా సంఘాల సభ్యులు తిరుపాల్, ఆర్లప్ప, ఆశీర్వాదం ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్ నుంచి విశాఖ వెళ్లేవారికి విజయవాడలో ట్రాఫిక్ సమస్య తప్పింది!




ప్రతి సంవత్సరం సంక్రాంతి, దసరా పండుగలకు హైదరాబాద్ నగరం దాదాపు ఖాళీ అవుతుంది. పండుగ కోసం అందరూ సొంతూళ్లకు వెళతారు. సంక్రాంతికి హైదరాబాద్ నుంచి విజయవాడ వచ్చే రోడ్డు పూర్తిగా ట్రాఫిక్ జామ్ అవుతుంది. హైదరాబాద్ నుంచి వచ్చే వాహనాలతో ప్రతి సంవత్సరం విజయవాడలో ట్రాఫిక్ సమస్య ఇబ్బందికరంగా మారేది. వాహనాలు విజయవాడ నగరం దాటాలంటే రెండు మూడు గంటలు పట్టేది. అయితే ఈసారి విజయవాడ వెస్ట్ బైపాస్ రోడ్డు అందుబాటులోకి రావడంతో నగరంలో ట్రాఫిక్ సమస్య తగ్గింది. గన్నవరం, ఏలూరు, రాజమహేంద్రవరం, విశాఖ వైపు వెళ్లే వాహనాలను విజయవాడ లోనికి రానీయకుండా పోలీసులు గొల్లపూడి వెస్ట్ బైపాస్ వద్ద మళ్లిస్తున్నారు. ఈ దారి చిన్నఅవుటుపల్లి వద్ద తిరిగి కలుస్తుంది. దీంతో ప్రయాణం కూడా 30 కిలోమీటర్ల మేర తగ్గుతోంది. అలాగే ట్రాఫిక్ జామ్ సమస్య తప్పింది.

# నేషనల్ హైవే టోల్ ప్లాజాకి ఏ గ్రామం పేరు..!

**రుద్రవరం గ్రామం 547,548 సర్వే నంబర్ లో టోల్ ప్లాజా ఏర్పాటు, రుద్రవరం టోల్ ప్లాజా బదులుగా, జూటూరు ప్లాజా అని పేరు మార్పు ,**

**టోల్ ప్లాజా బోర్డు లో ఏర్పాటులో రాజకీయ జోక్యం ,**

**గ్రామస్తులు అధికారులను ప్రశ్నిస్తే ఆ ఊరు పేరు పెడితే మీకేం నష్టం అని సమాధానం ,**

**టోల్ ప్లాజాకు మా భూమి , టోల్ ప్లాజా బోర్ట్ కు జూటూరు పేరు ఎలా పెడతారు అంటూ గ్రామస్తులు ఆవేదన ,**



**పాములపాడు, జనవరి 10 పల్లె వెలుగు**

నంద్యాల జిల్లా పాములపాడు మండలం రుద్రవరం గ్రామ టోల్ ప్లాజా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కర్నూల్ నుండి దోర్నాలకు 340 నేషనల్ హైవే రహదారి నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ హైవే రహదారిలో రుద్రవరం సమీపంలో టోల్ ప్లాజా ఏర్పాటు చేయాలని నేషనల్ అథారిటీ నిర?యించింది. అయితే టోల్ ప్లాజా ఒక సమస్యగా మారింది. ఈ టోల్ ప్లాజా ఏ గ్రామం హద్దులో ఏర్పాటు చేశారో, ఆ ఊరు పేరు రావాలంటూ రుద్రవరం గ్రామస్తులు అధికారులను నిలదీస్తున్నారు. నేషనల్ హైవే అధికారులకు కూడా టోల్ ప్లాజాకు 547 , 548 సర్వే నెంబర్ నుంచి అన్ని రికార్డులు అధికారుల దగ్గర ఉన్న వాటిని తారుమారు చేశారు. రుద్రవరం గ్రామస్తులు టోల్ ప్లాజా కు స్థలం ఇచ్చాం మా ఊరి పేరు టోల్ ప్లాజా రావాలంటూ వాగ్దానానికి దిగే అవకాశం ఉంది.




కానీ అధికారులు మాత్రం వాటిని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. రెవెన్యూ ఓ అధికారి గ్రామస్తులు కలిసి టోల్ ప్లాజా గురించి సమస్యను విన్నవించుకున్నారు. ఆ అధికారి గ్రామస్తులతో వేరే ఊరు టోల్ ప్లాజా వస్తే మీకు ఏమైనా అభ్యంతరమా, మీకేమైనా లాభాలు వస్తాయా అంటూ గ్రామస్తులతో ఆ అధికారి సమాధానం ఇచ్చారు. మరల మండల తాసిల్దార్ ను గ్రామస్తులు సమస్యను విన్నవించుకున్నారు. తాసిల్దార్ గ్రామస్తులతో మీ ఊరు చెలిమిల్ల రెవిన్యూలో ఉంది కాబట్టి , మీ ఊరి పేరు టోల్ ప్లాజా కు పెట్టలేదు, అందుకు బదులుగా జూటూరు టోల్ ప్లాజా అని వ్రాయడం జరిగిందని గ్రామస్తులకు సమాధానం ఇచ్చారు. వాటికి గ్రామస్తులు 547 , 548 నుంచి చెలిమిళ్ళ రెవిన్యూ, సర్వ నెంబర్ 548 నుంచి జూటూరు 850 సర్వేనెంబర్ వరకు దాదాపు 200 మీటర్లు దూరంలో జూటూరు రెవిన్యూ ఉంది. రుద్రవరం టోల్ ప్లాజా రావాల్సింది. జూటూరు టోల్ ప్లాజా గా ఎలా నిర?యిస్తారని రుద్రవరం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 548 సర్వేనెంబర్ నుంచి రుద్రవరం రెవిన్యూ లేదు కాబట్టి , మాకు చెలిమిళ్ల రెవిన్యూలో రుద్రవరం వున్నది కాబట్టి, రుద్రవరం టోల్ ప్లాజా అని పెట్టండి అని గ్రామస్తులు అధికారులకు విన్నవించుకున్నారు. కానీ అధికారులు అలా చేయడం కుదరదు మీరు ఏమైనా ఉంటే నేషనల్ హైవే ఎన్ హెచ్ అధికారులతో మాట్లాడుకోండి అని వెళ్ళిపోయారు. అధికారులు టోల్ ప్లాజా విషయంలో రుద్రవరం టోల్ ప్లాజా గా ఏర్పాటు చేయాలి, లేదా మరో పేరు ఏదైనా ఏర్పాటు చేస్తే కచ్చితంగా వీటి పై ధర్నాలు నిర్వహించి , పనులు జరగకుండా అడ్డుకుంటామని గ్రామస్తులు అధికారులకు హెచ్చరించారు.

**రాచపూడి శ్రీనివాసులు :** మా పొలిమేరలో ఏర్పాటు చేస్తున్న టోల్ ప్లాజా ను రుద్రవరం టోల్ ప్లాజా పెట్టాలి. మా గ్రామం స్థలం టోల్ ప్లాజా ఇచ్చాము. జూటూరు టోల్ ప్లాజా ఎలా నిర్ధారిస్తారు. నేషనల్ హైవే రహదారులు నిర్మాణం చేయడం వల్ల మాకు కూడా చాలా సౌకర్యంగా ఉంటుంది. అందుకు అనుకూలంగా మా గ్రామం కూడా సహకరిస్తుంది. కాబట్టి అధికారులు మా గ్రామాన్ని గుర్తించి టోల్ ప్లాజా మా గ్రామం పేరు వచ్చే విధంగా చేయాలని అధికారులను వేడుకుం టున్నాం.



**లింగాల సుబ్బరాయుడు**

టోల్ ప్లాజా చెలిమిళ్ళ రెవిన్యూ రుద్రవరంలో ఉంది. కానీ జూటూరు టోల్ ప్లాజా అంటూ 340సి నేషనల్ హైవే అధికారులు వెల్లడిస్తున్నారు. రుద్రవరం గ్రామం 547,548 సర్వే నెంబర్లు లో టోల్ ప్లాజా పడుతుంది. 548 సర్వే నుంచి జూటూరు పొలిమేర 850 సర్వే నెంబర్ వరకు దాదాపు రెండు వందల మీటర్లు వుంది. టోల్ ప్లాజా కు జూటూరు పేరు ఎలా నిర్ధారిస్తారు. ఈ విధంగా చేయడం వల్ల మా గ్రామంలో చాలా మందికి ఉపాధిని కోల్పోయే అవకాశం ఉంది కాబట్టి వీటిపై గ్రామస్తులు అందరం కలిసి కచ్చితంగా ధర్నాకు దిగుతాం సమస్య తీరే వరకు పనులు జరగకుండా అడ్డుకుంటాం.

**రామస్వామి రుద్రవరం గ్రామ సర్పంచు :**

జిల్లా జాయింట్ కలెక్టర్ వారితో టోల్ ప్లాజా విషయంపై మాట్లాడడం జరిగింది. వాటికి సంబంధించిన 547,548 సర్వే నెంబర్లు , డాక్యుమెంట్లు కూడా జిల్లా కలెక్టర్ అందించాం. కలెక్టర్ టోల్ ప్లాజా విషయంపై చర్యలు తీసుకొని రుద్రవరం గ్రామం టోల్ ప్లాజాగా ఏర్పాటు చేసే విధంగా నేషనల్ హైవే అధికారులతో చర్చించి నిర?యం తీసుకోవాలని కోరుకుంటున్నాం. మా స్వగ్రామానికి నిరుద్యోగ ఉపాధి కోల్పోయే అవకాశాలున్నాయి. కాబట్టి ఉన్నత అధికారులు వీటిపై స్పందించాలని కోరుకుంటున్నాం

## గోకులం షెడ్లను ప్రారంభించిన సర్పంచ్





**పాములపాడు జనవరి 11 పల్లె వెలుగు** పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గోకులం షెడ్లను గ్రామ సర్పంచ్ వై. మాణిక్యమ్మ, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో-విమలమ్మ, టిడిపి గ్రామ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈసందరరేగా వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం పశువులకు ఎండ-వాన నుండి రక్షణ ఉండాలనే ఉద్దేశంతో ఈ గోకులం షెడ్లను నిర్మించడానికి రైతులకు ఆర్థిక సహకారం చేస్తున్నదని అన్నారు. ఈ గోకులం సెడ్ల నిర్మాణాల పర్యవేక్షణ ఎంజిఎన్ఆర్ఇజిఎస్, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్నది అన్నారు. కనుక పశువులున్న రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గోకులం షెడ్లను నిర్మించుకోవాలని కోరారు. ఈ గోకులం షెడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, ఆదిరెడ్డి, కే.మోహన్ గౌడ్, గంటా.రమేష్, లెనిన్ బాబు, బాలస్వామి, వార్డు నెంబర్ లక్ష్మన్న, వై.దానమయ్య, రామ్మోహన్ రెడ్డి, మల్లికార్జున నాయుడు, గంటా.మధు సుధాకర్,చంద్రశేఖర్ గౌడ్, శంకరాముల నాయక్, వెంకటేష్ రెడ్డి, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగస్తులపై రాజకీయ కక్ష సాధింపు మానుకోవాలి



**నంద్యాల ప్రతినిధి. జనవరి 11 .పల్లె వెలుగు** నంద్యాల జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులపై రాజకీయ కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ఎస్ రాజు నాయక్ పై ఉన్న సస్పెండ్ రద్దుచేసి విధులను తీసుకుని వారి కుటుంబాన్ని ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు నంద్యాల జిల్లా డీఈవో జనార్దన్ రెడ్డి గారికి వారి కార్యాలయంలోవిన్నవించడం జరిగింది.ఈ సందరరేగా సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ బనగానపల్లెలో గత ప్రభుత్వం అధికారపార్టీ నాయకులకు అనుకూలంగా పనిచేశారని రాజకీయ కక్షతో స్థానిక మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి కి వారి అనుచరులు గతంలో మేము చెప్పినది వినలేదని సాకు తో లేనిపోనివి చెప్పి బాలుర జిల్లా పరిషత్ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న కె రాజు నాయక్ ను ఉన్నఫలంగా సస్పెండ్ చేయడంతో వారి కుటుంబం తీవ్ర ఇబ్బందులు గురవుతుందని ఆవేదనతో తెలిపారు.రాష్ట్రంలో సస్పెండ్ చేసిన ఉద్యోగులకు సగం జీతం ఇవ్వాలన్న నిబంధన ఉన్నప్పటికీ గత ఆరు నెలలుగా ఆ సగం జీతం కూడా ఇవ్వలేదని ఇప్పటికైనా బనగానపల్లె శాసనసభ్యులు రోడ్డు భవనాల శాఖ మంత్రివర్యులు బీసీ జనార్ధన్ రెడ్డి గారు. నంద్యాల డిఈఓ జనార్దన్ రెడ్డి గారు మానవతా దుక ృపంతో రాజు నాయక్ పై ఉన్న సస్పెండ్ ఎత్తివేసి వారి కుటుంబ సభ్యులను ఆదుకోవాలని తెలిపారు.

## ఘనంగ వడ్డే ఓబన్న జయంతి

**నంద్యాల ప్రతినిధి. జనవరి 11 పల్లె వెలుగు :**నంద్యాల జిల్లాలోని బీసీ వెలారే ఆఫీసు నందు ప్రభుత్వ అధికారుల సమక్షంలో వడ్డెర సంఘ నాయకులు అందరూ కలిసి వడ్డే ఓబన్న జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వడ్డే ఓబన్న యొక్క జీవిత చరిత్రను ఒకసారి స్మరించుకుంటూ వడ్డెర కమ్యూనిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇంటర్నేషనల్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు వడ్డే చక్రధర్ మాట్లాడుతూ వడ్డే ఓబన్న స్వాతంత్ర సమరయోధుడు యుద్ధ వీరుడు సర్వ సైన్యాధ్యక్షుడు గెరిల్లా యుద్ధ వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కి సర్వ సైన్యాధ్యక్షుడుగా ఉండి ఆనాటి బ్రిటిషర్లపై అక్రమ పన్ను వసూళ్లకు పాల్పడుతున్నందుకు మన దేశం స్వాతంత్రం కొరకు ఆనాడే పోరాడి ప్రాణ త్యాగాలు చేశారు అలాంటి వ్యక్తి మా వడ్డెర జాతిలో ఉండడం మేమందరం కూడా గర్వించదగ్గ విషయం ఆయనను స్మరించుకుంటూ ఆయన యొక్క పోరాటిసూార్తితో మా యొక్క వడ్డెర జాతి హక్కులు సాధించుకోవడానికి నిరంతరం క ృషి చేస్తామని.వడ్డెర నాయకులు ప్రజలు అందరూ కలిసిమెలిసి ఐక్యతను చాటుతూ మా హక్కులు సాధించుకుంటామని తెలియజేస్తున్నాను .ఈ యొక్క కార్యక్రమంలో వడ్డెర సంఘ నాయకులు వల్లెపు సుబ్బరాయుడు ,వడ్డే శీను,, వెంకటేష్ , వడ్డే రామాంజనేయులు వడ్డే గోపాల్ , వడ్డే మధు వడ్డే నాగరాజు పుల్లయ్య చల్ల మద్దిలేటి వడ్డే మనోజ్, వడ్డే మధు, సెలాసుబ్బరాయుడు రవి వడ్డే డీలర్ సుబ్బయ్య , సుబ్బరాయుడు,వడ్డె పుల్లయ్య తదితరులు ముఖ్య నాయకులు, నంద్యాల జిల్లా ప్రభుత్వ అధికారులు బీసీ వెలారే ఆఫీసర్ ముస్తాక్ అహ్మద్, అసిస్టెంట్ డిఎంహెచ్ఓ శారద , డి ఎల్ డి ఓ శివారెడ్డి , బిసి వెలారే సూపర్డెంట్ గోవర్ధన్ , బీసీ వెలారే ఆఫీసర్ సురేష్ పాల్గొన్నారు, వేణుగోపాల్ , మరియు వడ్డెర ప్రజలు నాయకులు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా వడ్డే ఓబన్న జయంతిని ఘనంగా జరుపుకునే నివాళులర్పించారు.



# అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో పల్లెల్లో ముందే వచ్చిన సంక్రాంతి.







### ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి

**ఏలూరు చీఫ్ బ్యూరో, జనవరి 11 పల్లె వెలుగు** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేత ృత్వంలోని కూటమి ప్రభుత్వం అభివ ృద్ధి, సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేయడంతో పల్లెల్లో సంక్రాంతి పండుగ ముందే వచ్చిందని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. భీమడోలు మండలం గుండుగొలనులో రూ.25 లక్షలు, భీమడోలులో రూ.90 లక్షలు నరేగా నిధులతో చేపట్టిన సిమెంటు రహదారులు, వడ్డిగూడెంలో రూ.2.30 లక్షలతో నిర్మించిన గోకులం షెడ్డును ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, టిడిపి జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులుతో కలిసి ఎంపీ మహేష్ కుమార్ శనివారం ప్రారంభించారు. అనంతరం భీమడోలు మానస ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో జరిగిన సంక్రాంతి సంబరాల వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తరువాత మానస ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సౌజన్యంతో ఆంధ్ర హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా, ఎమ్మెల్యే ధర్మరాజు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పద్మశ్రీ, టిడిపి జిల్లా అధ్యక్షుడు వీరాంజనేయులుతో కలిసి ఎంపీ మహేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందరరేగా జరిగిన సభలో ఎంపీ మహేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పాడి పరిశ్రమ అభివ ృద్దే ధ్యేయంగా పెద్ద ఎత్తున పథకాల అమలు చేస్తుందని, దీనిలో భాగంగా గోకులం పథకంలో భాగంగా పశువుల షెడ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం రహదారుల అభివ ృద్ధిని పూర్తిగా విస్మరించడంతో ప్రజలు నానా అవస్థలు పడ్డారని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టగానే రహదారుల అభివ ృద్ధిపై ద ృష్టి సారించారని ఎంపీ పేర్కొన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లోని రహదారులు సిమెంట్ రోడ్లుగా నూతన శోభను సంతరించుకుంటూ ఉన్నాయని ఎంపీ తెలిపారు. అలాగే గత వైస్సార్సీపీ ప్రభుత్వంలో అభివ ృద్ధికినోచని ఆర్ అండ్ బి రహదారుల అభివ ృద్ధి కూడా రూ.97 కోట్లతో వేగవంతంగా జరుగుతుందని అన్నారు. నిర్దిష్టమైన ప్రణాళికతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్రంలో అభివ ృద్ధి పరుగులు పెట్టిస్తుందని ఎంపీ తెలిపారు. ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, టిడిపి జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు ప్రసంగించారు. కార్యక్రమంలో నియోజకవర్గం పరిధిలోని కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





# శానిటేషన్ కార్మికుల మూడు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి - సీఐటీయూ






**నంద్యాల ప్రతినిధి. జనవరి 11 . పల్లె వెలుగు** ):నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి మరియు నంద్యాల వైద్య కళాశాలలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికుల మూడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి వి, బాల వెంకట్ ఏపీ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా నాయకులు ప్రసాద్ లు డిమాండ్ చేశారు. శనివారం

నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి మరియు నంద్యాల వైద్య కళాశాలలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు మూడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి లో ఉన్నటువంటి ఇన్చార్జి సూపర్డెంట్ కు శానిటేషన్ కార్మికులతో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ కార్మికులకు నెలనెలా వేతనాలు ఇవ్వకుండా చాలా ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు.మూడు నెలల నుండి జీతాలు ఇవ్వకుంటే ఏ రకంగా ఇల్లు గడవాలో అధికారులే చెప్పాలని,ఏరకంగా డ్యూటీలు చేయాలో అధికారులు చెప్పాలని వారు అన్నారు.గత మూడు నెలలుగా వేతనాలు లేకపోవడం వల్ల శానిటేషన్ కార్మికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇంటి అద్దెలు కట్టలేక పిల్లల స్కూల్ ఫీజులు కట్టలేక పూట గడవక చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కనీసం డ్యూటీలకు రావాలంటే ఆటో చార్జీలు కూడా లేనటువంటి పరిస్థితి కార్మికులు ఎదుర్కొంటున్నారని అన్నారు.అధికారులకు కాంట్రాక్టర్లకు ఎన్నిసార్లు విన్నవించుకున్న ప్రతిసారి ఐదు నెలలు నుండి మూడు నెలల వరకు వేతనాలు పెండింగ్లో ఉంటున్నాయని, ఇది పునరావతం కాకుండా చూడాలని అన్నారు. అలాగే ఇప్పటినుండి అయినా ఏ నెలకి ఆ నెల వేతనాలు పడేలాగా చూడాలని అలాగే వారికి ఈఎస్ఐ పిఎఫ్ ఏ నెలకానెల స్లిప్పులు ఇచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఇన్చార్జి సూపర్డెంట్ డాక్టర్ ఆనందరావు కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఆనందరావు మాట్లాడుతూ మీ వేతనాలు వెంటనే విడుదల చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గురు స్వామి, చెన్నయ్య, మద్దిలేటి, శివకుమార్, లక్ష్మీదేవి, నాగలక్ష్మి, కుమారి, రాజు లతోపాటు శానిటేషన్ కార్మికులు పాల్గొన్నారు

# 19న విజయవాడలో గిరిజన ఆదివాసి సమ్మేళన మహా సభ



**నంద్యాల ప్రతినిధి. జనవరి 11 . పల్లె వెలుగు** నందమూరి నగర్ లో గోడపత్రికలు ఆవిష్కరించిన ఏపీ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, బాల నాయక్ గిరిజన సంఘ నాయకులు ఈనెల 19వ తేదీన గిరిజన ఆదివాసి సమ్మేళన సభ విజయవాడ వేదికగా నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ తెలిపారు.శనివారం నంద్యాల పట్టణంలోని స్థానిక నందమూరి నగర్ కాలనీలో రాష్ట్ర అధ్యక్షులు రాజు నాయక్ సమావేశం నిర్వహించారు. అనంతరం గిరిజనులతో కలిసి సభ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ మాట్లాడుతూ అట్టడుగున నివసిస్తున్న గిరిజనులంతా ఏకమై ఐక్యమత్యంతో ఉండి సంకటితం కావాలన్నారు. మన హక్కులను కాపాడుకునేందుకు మనమే ఉద్యమించాలన్నారు. గిరిజన ప్రజా సమాఖ్య, గిరిజన విద్యార్థి సమాఖ్య జాతీయ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించే గిరిజన ఆదివాసి సమ్మేళన సభ జయప్రదం చేయాలని ఆయన గిరిజనులకు పిలుపునిచ్చారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్, ఏపీ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకర్రావు, సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ కేరళ ఐజి లక్ష్మణ్ నాయక్, మాజీ ఎంపీ సీతారాం నాయక్ మరియు ప్రముఖ నేతలు హాజరవుతున్నారన్నారు. అదేవిధంగా గిరిజన సంస్కృతి సంప్రదాయాలతో గిరిజన కళాబృందం చే సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. గిరిజన ప్రజల జీవన ప్రమాణం స్థాయిని పెంచే లక్ష్యంతో గిరిజనుల ఆత్మగౌరావానికై జరిగే గిరిజన ఆదివాసి సమ్మేళన సభకు వేలాదిగా గిరిజన ఆదివాసిలు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నంద్యాల జిల్లా బంజారా వెలేఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బాల నాయక్, జనార్దన్ నాయక్,దెను నాయక్,రవి నాయక్,పులన్న నాయక్, నాను నాయక్, లక్ష్మ నాయక్, మరియు తదితల గిరిజన నేతలు పాల్గొన్నారు



## స్ఫూర్తినిచ్చే మంత్రం వివేకానంద.!!

**నంద్యాల ప్రతినిధి. జనవరి 11 . పల్లె వెలుగు** ):

ఆధునిక యుగపు మార్గదర్శకులు
అసలైన ఆధ్యాత్మికవేత్త
ఆలోచన ప్రతిభా పాటవాల యుక్తి
యువతను పేరేపించిన మహా శక్తి..నిత్య ప్రేరణ కలిగించే సందేశం
ప్రపంచ దేశాలకు దొరికిన ముత్యం
అందరి మన్ననలు పొందిన వినయశీలి
వేదాంత యోగ తత్వ శాస్త్ర నిధి..
దేశ ఉన్నత్యాన్ని చాటిన దేశభక్తులు
హైందవాన్ని అమెరికాలో వినిపించి
భారతమాత సంకల్పాన్ని చాటి చెప్పి
విదేశీయుల హృదయాలను గెలిచే..
విశ్వ మత సభల్లో ఉపన్యసించి
సరస్వతీ దేవి నిజరూపం ప్రదర్శించే
సౌభ్రాతృత్వం భావన తత్వం తెలియజేస్తూ
మధుర కంఠస్వరంతో సంభాషించే..
అమెరికాకు ప్రజలకు ఆరాధ్యులై
స్వామి ప్రసంగానికి ఆకర్షితులై
చెవులు చిల్లులు పడే శబ్దముతో
హర్ష ద్వానాలతో సభ దద్దరిల్లే...
దేశం విలువలను విను వీధుల్లో వినిపించే
అందరి హృదయాలను కొల్లగొట్టి
ఆధ్యాత్మిక నూతన సంపద సమకూర్చి
భారత ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పే..
అతను ఒక్క గొప్ప తాత్వికులు
అద్వైత వేదాంత తత్వ విజ్ఞాన తపస్వి
జీవుడు దేవుడు ఒక్కటేనని ప్రకటించే
దరిద్ర నారాయుని దర్శనం గావించే..
యువత శక్తిని ప్రకటించాలని
ప్రపంచీకరణ నేపథ్యంలో విస్తరించాలని
నిరాశ నిస్పృహలను వదిలేస్తూ
ధైర్యంగా ముందుకు సాగాలని గర్జించే..
యువతకు సూర్తేనిచ్చే మంత్రం అతను
నవ నిర్మాతలకు అతనే మార్గదర్శి
శక్తియుక్తుల సామర్థ్యాన్ని ప్రేరేపించి
భవితకు ఆత్మబోధ చేసిన దార్శనికులు..
కొప్పుల ప్రసాద్
నంద్యాల .



## సిఎం పర్యటన సందర్భంగా ముందస్తు భద్రత ఏర్పాట్ల తనిఖీ (ఎ.ఎస్.ఎల్) లో భాగంగా ఎస్పీ తో కలిసి సమీక్షించి, సిఎం పర్యటన ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్



### సిఎం పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్
### ముఖ్యమంత్రి పర్యటనలో భద్రత కట్టుదిట్టంగా ఏర్పాట్లు ఉండాలి : ఇంఛార్జి ఎస్పీ మణికంఠ చందోలు

**తిరుపతి, చీఫ్ బ్యూరో జనవరి11 పల్లె వెలుగు** ఆం.ప్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 12న రేపు ఆదివారం నాడు తిరుచానూరు సమీపంలో ఎ.జి అండ్ పి సంస్థ వారు వినియోగదారులకు ఏర్పాటు చేసిన పి.ఎన్.జి గృహ గ్యాస్ కనెక్షన్లను ప్రారంభించే కార్యక్రమంలో మరియు తాజ్ హెూటల్ నందు ఏర్పాటుచేసిన సిఎన్జి ఆటో మరియు ఎల్పివి వాహనాలను జెండా ఊపి ప్రారంభించి, సహజవాయు ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఎలిమెంట్స్ ఏపీ నందు ప్రారంభించే కార్యక్రమంలో హాజరు కానున్న సందర్భంగా పర్యటన ఏర్పాట్లలో చిన్నపాటి లోపాలకు తావివ్వరాదని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు.

శనివారం మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయం నందు సిఎం పర్యటన ఏర్పాట్లపై %లూూ% లో( ముందస్తు భద్రత లైజన్) జిల్లా కలెక్టర్ ఇంఛార్జి జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు తో కలిసి అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు రేపు ఆదివారం 12 న మద్యాహం 3.30 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుంటారని, అనంతరం రోడ్డు మర్గాన బయలుదేరి తిరుచానూరు సమీపంలోని వినియోగదారుల గృహానికి సాయంత్రం నాలుగు గంటలకు చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన పి.ఎన్.జి గృహ గ్యాస్ కనెక్షన్లను ప్రారంభించి,సదరు కుటుంబంతో మాట్లాడుతారని తెలిపారు. సాయంత్రం 4.25 గం.లకు తాజ్ హెూటల్ చేరుకుని అక్కడ ఏర్పాటుచేసిన సిఎన్ జి ఆటో మరియు ఎల్పివి వాహనాలను జెండా ఊపి ప్రారంభించి, సహజవాయు ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఎలిమెంట్స్ ఏపీ నందు ప్రారంభించే కార్యక్రమంలో హాజరు అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం సాయంత్రం 5.55 గం.లకు నారావారిపల్లికి బయలుదేరుతారని తెలిపారు.

ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ వారు స్పెషలిస్ట్ డాక్టర్లు ఏర్పాటు, సేఫ్ రూమ్ ఏర్పాటు, అధునాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్, ఫైర్ సేఫ్టీ, నిరంతరాయ విద్యుత్ తదితర ఏర్పాట్లపై విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.

ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ తరపున బందోబస్తు పక్కాగా ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

సమీక్ష అనంతరం ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో జిల్లా కలెక్టర్ , ఎస్పీ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి లు రవి మనోహరాచారి వెంకటరావు, శ్రీనివాసరావు, ఆర్డీఓ కిరణ్మయి, రామ్మోహన్, జిల్లా అధికారులు, విమానాశ్రయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మిపురం హెూమియోపతి మెడికల్ ఆఫీసర్ గా డా.ఎన్.జవహర్ రెడ్డి



**కడప చీఫ్ బ్యూరో జనవరి 11, పల్లె వెలుగు** కడపనగరం లో సంజీవిని హెూమియో కేర్ ద్వారా విశేష సేవలు అందించిన కడప వాసి డా. ఎన్ జవహర్ రెడ్డి ఎస్ పి ఎస్ ఆర్ నెల్లూరు జిల్లా లక్ష్మీ పురం హెూమియోపతి డిస్పెన్సరీ కి మెడికల్ ఆఫీసర్ గా నియమితు లయ్యారు. ఆయుష్ కమిషనర్ డా. మంజులా డి.హెూస్మాని డా. ఎన్.జవహర్ రెడ్డి ని లక్ష్మీపురం హెూమియోపతి డిస్పెన్సరీ కి మెడికల్ ఆఫీసర్గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. డా. ఎన్.జవహర్ రెడ్డి హెూమియోపతి లో అనుభవం గల వైద్యులు. ఆయన ప్రజలకు ఆరోగ్యం పై అవగాహన పెంచడానికి అనేక ఆరోగ్య అవగాహన క్యాంపులను, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. అలాగే ఆల్ ఇండియా రేడియోలో ఆరోగ్య సౌభాగ్యం కార్యక్రమంలో అనేక మార్లు ఆరోగ్య అవగాహన పై ఇంటర్వ్యూలు ఇచ్చారు. సామాజిక సేవలో కూడా విశేషమైన సేవలు అందించారు. కడప జిల్లాలో ప్లాస్టిక్ నియంత్రన, శుభ్రమైన నీరు, సానిటేషన్, మహిళా సాధికారత, నిరుద్యోగ సమస్యలపై అయన కృషి ప్రత్యేకంగా నిలుస్తుంది. ఆలాగే ప్లాస్టిక్ నిషేధ ర్యాలీ, రక్తదానం శిబిరాలు, మొక్కల పంపిణీ వంటి అనేక సామాజిక కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస వర్క్షాప్ నిర్వహించి యువతలో మంచి విలువలు నాటే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా డా. జవహర్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ పి ఎస్ ఆర్ నెల్లూరు జిల్లా లక్ష్మీపురం పరిసర ప్రాంత ప్రజలకు హెూమియోపతి వైద్య సేవలను అందించడం, ఆరోగ్య సంబంధిత అంశాలలో అవగాహన పెంచడం, గ్రామీణ ప్రజలకు సమగ్ర వైద్య సహాయం అందించడమే తమ లక్ష్యం అని ఆయన తెలిపారు

# శ్రీ పార్వతీదేవి సమేత శ్రీ తాండవ మల్లేశ్వరస్వామి కళ్యాణం మహోత్సవం.






**కొత్తపల్లె:జనవరి 11 పల్లె వెలుగు** మండలం కేంద్రమైన కొత్తపల్లె గ్రామంలో భక్తులు ఆరాధ్య దైవంగా శ్రీశ్రీశ్రీతాండవ మల్లేశ్వరస్వామి దేవస్థానం విరాజిల్లుతున్నాది.

ఈ ఆలయానికి ఎంతో చరిత్ర ఉంది. పరమశివుడు ఇక్కడ స్వయంభువుగా వెలిసినట్లు పెద్దలు చెబుతారు. ఇక్కడ సుమారు 5000 వేల సంవత్సరాలకు ముందు ఆలయం నిలువుబండలతో శ్రీ తాండవ మల్లేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించినట్లు చరిత్ర కారుల ద్వారా తెలుస్తోంది. జనమేజయ మహారాజు ఈ ఆలయాన్ని నిర్మించినట్లు శాసనాల ద్వారా తెలుస్తుంది.అంతేకాక రాయలవారి పాలనలో శ్రీశైలంలో ప్రధాన గోపురం నిర్మిస్తున్నప్పుడు అక్కడున్న బయలు వీరభద్రాలయంలో శ్రీ తాండవ మల్లేశ్వరాలయం గురించి తాళపత్ర గ్రంధాలు శాసనాలు ఉండటంతో కృష?దేవరాయలు కూడా శ్రీ పార్వతిదేవి సమేత శ్రీ తాండవ మల్లేశ్వరస్వామిని సేవించి తరించినట్లు చరిత్ర శ్రీ పార్వతి దేవి తండ్రి దక్షుడు యజ్ఞం చేస్తుండగా, కుమార్తెను ఆహ్వానించ లేదు. అయినా ఆమె వెళ్లినా తండ్రి అవమానించడంతో శివుడు ఆగ్రహంతో ఇక్కడ తాండవం చేయండంతో ఈ ఆలయానికి శ్రీతాండవ మల్లేశ్వర స్వామి ఆలయం అని పేరు వచ్చినట్లు తెలుస్తుంది. అంతేకాకుండా శ్రీ తాండవ మల్లేశ్వరస్వామి గరాలేయంలో ఉన్న లింగం శ్రీశైలం జ్యోతిర్లింగాన్ని పోలి ఉందని ప్రజలు అపారమైన నమ్మకము.

ఇక్కడ కొత్తగా కొత్తపల్లెగా నిర్మించుకునేందున కొత్తపల్లెగా వ్యవహరిస్తున్నారు. పూర్వం రాజుల కాలంలో కోట బుజ్జి నిర్మించే ముందు దైవానుగ్రహం కోసం ఆనవాయితీగా దేవాలయాల నిర్మాణం చేశారు.

పూర్వ పెద్దలు చెప్పినటువంటి ప్రకారము ఐదు గ్రామముల కలయిక కొత్తపల్లె
1.హరివరం,2.చింతలపల్లె,3.తులసిపురం,4.పాడు
5. సోమేశ్వరం ఈ ఐదు గ్రామాల్లో గతములో కలరా లాంటి వ్యాధి వ్యాపించడంతో ఎంతో జననష్టం జరిగింది. అందువలన మిగిలిన ప్రజలు అందరూ కలిసి నల్లమల్ల అటవీ సమీపంలో ఒక గ్రామాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఆ గ్రామమే నేటికి కొత్తపల్లె గ్రామంగా పిలువబడింది. శ్రీ:శ్రీ:శ్రీ: పార్వతీదేవి సమేత. శ్రీ: తాండవ మల్లేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ ఆహ్వానపత్రిక,, "శ్రీ " వాగర్థ వివ సంపృక్తీ. వాగర్థ ప్రతి పత్తమే జగత: పితరౌ వందే పార్వతి పరమేశ్వరౌ.- పార్వతి పరమేశ్వరౌ.- భక్తాగ్రేసరులారు! నంద్యాల జిల్లా కొత్తపల్లె మండలం కొత్తపల్లె గ్రామంలో వేంచేసియున్న శ్రీ పార్వతిదేవి సమేత శ్రీ తాండవ మల్లేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం స్వస్తి శ్రీ చాంద్ర మానేన శ్రీ కోధి నామ సంవత్సరము పుష్యమాసము,,శుద్ధ చతుర్థశి పూరి?మి 13-01-2025 తేదీ సోమవారం నుండి పుష్యమాసము శుద్ధతదియ ఆశ్లేష తేది 16-01-2025 గురువారం వరకు మకర సంక్రమణ ఉత్తరాయణ పుణ్యకాలం బ్రహ్మోత్సవము మహావైభవముగా జరుగుతును. కావున భక్తులు స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించి తరించ ప్రార్ధన కార్యక్రమములు :- మెదటి రోజు 13.01.2025 సోమవారము పుష్యమాసము,,శుద్ధ చతుర్థశి పూరి?మి ఉదయం స్వామివారికి బిందెసేవ గణపతి పూజ రుద్రాభిషేకం పుణ్యాహవాచనం రుద్రాభిషేకము అంకురార్పణ:- స్వామివారిని పెళ్లి కుమారునిగా ముస్తాబు చేస్తారు. రెండవ రోజ 14.01.2025 మంగళవారము ,,పుష్య ,, శుద్ధ,,బహుళ పాద్యమి,, స్వామివారికి ఉదయం బిందెసేవ రుద్రాభిషేకం-అమ్మవారికి. కుంకుమార్చనం,, సాయంకాలం" ప్రదోషపూజ రాత్రి 8గం,,15 ని,,లకు నుంచి వధు:- శ్రీశ్రీశ్రీ పార్వతిదేవి,, వర:- శ్రీ తాండవ మల్లేశ్వర స్వామివారి కళ్యాణము మకర సంక్రమణ పర్వణి పుణ్యకాలంలో సోమవారం శ్రీశ్రీశ్రీ పార్వతీదేవి సమేత శ్రీతాండవ మల్లేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కొత్తపల్లె గ్రామం పురోహితులు యాదవేని.లక్ష్మీనరసయ్య శర్మ ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం రాత్రి 10:00 గంటలకు శ్రీ తాండవ మల్లేశ్వర స్వామి ఉత్సవమూర్తులను పల్లకిలో కూర్చోబెట్టి గ్రామ నలుమూలల మంగళ వాయిద్యాలు నడుమ ఊరేగింపు భక్తజనం ఆలయ యూత్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరుగును. అనతరం 10గం,,30ని,,లకు భజన కార్యక్రమం సాంస్కృతిక కార్యక్రమంలు జరుగును. మూడవరోజు 15.01.2025 ఎళీళీధవారము 15వ తేదీ పుష్య,, కృష?,, బహుళ విదియ పుష్యమి ఉదయం స్వామివారికి బిందెసేవ,రుద్రాభిషేకం జరునను ఉదయం గంటల 10.00గంటలకు సభాపూజ " సాయంత్రం 05.00 గంటలకు అన్నదాన సంతర్పణ: రాత్రి 10.00 గం,,లకు సంస్కృతిక కార్యక్రమాలు కలదు. రాత్రి 11.30 గంటలకు స్వామివారి ప్రభోత్సవము వేడుకలలో స్వామి అమ్మవార్లు గ్రామం నలుమూలల ఊరేగింపు కార్యక్రమము మంగళ వాయిద్యాల నడుమ ఉత్సవం భక్తజనం ఆలయ యూత్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరుగుతుంది. నాలుగవ రోజు 16.01.2025 గురువారము పుష్య మాసం,, కృష?,, బహుళ తదియ 16వ తేదీ ఉదయం స్వామివారికి బిందెసేవ-రుద్రాభిషేకం,, జరునను,, సాయంత్రం 04.00 గంటలకు,, స్వామిఅమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను నందీశ్వరుని పల్లకిలో కూర్చోబెట్టి మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా పారువేట ఉత్సవ మంగళవాయిద్యాలు నడుమ గ్రామ పెద్దలు భక్తజనం ఆలయూత్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరుగును. రాత్రి 10.00 గంటలకు సంస్కృతిక కార్యక్రమాలు జరుగును.కావున స్వామి అమ్మవార్ల ఉత్సవాలలో భక్తులందరూ కుటుంబ సమేతంగా పాల్గొని, పూజించి, వీక్షించి, దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించి శ్రీ స్వామి అమ్మవార్ల కరుణా కటాక్షములు, పొందగలరని ఆత్మీయ ఆహ్వానం.





# ఎస్సీ, ఎస్టీ డిస్టిక్ విజిలెన్స్ నియామక పత్రాన్ని అందుకున్న ముద్దం నాగ నవీన్



**నంద్యాల ప్రతినిధి. జనవరి 11 .పల్లె వెలుగు** నంద్యాల జిల్లా విజిలెన్స్ అండ్ మానిటింగ్ కమిటీ సభ్యునిగా ముద్దం నాగ నవీన్ నంద్యాల నియోజకవర్గం నుంచి ఎన్నుకున్నట్లు నంద్యాల జిల్లా కలెక్టర్ గారు ఉత్తర్వులు జారీ చేశారని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ సూపరెంట్ జమునకుమారి మరియు మురళీకృష? తెలిపారు . ఈ సందరరేగా ముద్దం నాగ నవీన్ కు కలెక్టర్ ఉత్తర్వులను చేతికి అందజేశారు.ఈ సందరరేగా ముద్దం నాగ నవీన్ మాట్లాడుతూ నంద్యాల 19 వార్డు నుంచి నన్ను నా సేవలను గుర్తించి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా ఎంపిక చేసిన జిల్లా అధికారులకు మరియు గౌరవనీయులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ కి , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ కి , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ కి , అలాగే నా వెంట ఉండి నువ్వు ఏదైనా సాధించగలవు అని ధైర్యం ఇచ్చిన మిత్రులు , శ్రేయోభిలాషులు రాజేష్ (బుజ్జి) , షబ్బీర్ , షాకీర్ , అక్బర్ , అలీ గార్లకి అదేవిధంగా నా ప్రతి పనిలోనూ వారి సహాయ సహకారాలు అందిస్తున్న టిడిపి కౌన్సిలర్లకి , మాజీ కౌన్సిలర్లకి , వార్డ్ ఇంచార్జ్ లకి , వార్డు అధ్యక్షులకి , టిడిపి నాయకులకు , కార్యకర్తలకు , అభిమానులకు , మిత్రులకు , శ్రేయోభిలాషులకు , మీడియా ప్రతినిధులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# గోపూజ, గో విశిష్టతపై ధార్మిక ప్రవచనాలు

## -డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే



**నంద్యాల ప్రతినిధి. జనవరి 11 . .పల్లె వెలుగు** ఈనెల 15న కనుమ పండుగను పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కర్నూలు నగరశివారులోని గోదాగోకులంలో వెలసిన గోదా రంగనాథ స్వామి దేవస్థానం నందు, నంద్యాల జిల్లా, మండలకేంద్రమైన మిడుతూరులోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు ఉదయం 10 గంటలకు గోపూజ, గో విశిష్టతపై ధార్మిక ప్రవచనాన్ని ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, గోదాగోకులం వ్యవస్థాపక అధ్యక్షులు మారం నాగరాజు గుప్త, ట్రస్టీ పల్లెర్ల నాగరాజు తెలిపారు. ఇందుకు సంబంధించిన బ్యానరును స్థానిక గోదాగోకులం సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రమేశ్ బట్టర్ ఆచార్యులు, యం.రాంభూపాల్ రెడ్డి, మాకం శ్రీనివాసులు, పి. వి. సుబ్రమణ్యం, పాలాది సుబ్రహ్మణ్యం, వేముల జనార్ధన్, పెరుమాళ్ళ బాల సుధాకర్, రాధాకృష?, బచ్చు నాగ సురేశ్, వేముల ఎల్లయ్య, తరిగొండ వెంగమాంబ సేవాసమితి వ్యవస్థాపకులు పసుపులేటి నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# 13 న సిపిఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**డోన్ .పల్లె వెలుగు డిసెంబర్ 11** పట్టణంలో సిపిఐ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందరరేగా డోన్ పట్టణంలో జనవరి 13 తేదీన శ్రీరామ్ నగర్ లో ముగ్గుల పోటీలు నిర్వహించబడును. ఆసక్తిగల మహిళలు ఈ నెంబర్ కు సంప్రదించవలసినదిగా కోరడమైనది. ఫోన్ నెంబర్ 7013175105 ఈ పోటీలో పాల్గొనవచ్చు పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు బహుమతి ఉండును కావున అందరూ పాల్గొనవలసిందిగా కోరుతున్నా షమీం బేగం ఎన్ఎఫ్ఐ డబ్ల్యు ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమైక్య నంద్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోరడమైనది.

# దొందపాటి రాజులు యాదవ్ కి ఘనంగా సన్మానం

**కర్నూలు ప్రతినిధి. జనవరి 11 .పల్లె వెలుగు** :నంద్యాల చెక్ పోస్ట్ దగ్గర ఉన్న శ్రీకృష? టెంపుల్ నందు శ్రీకృష? జయంతి ఉత్సవ కమిటీ కి శాశ్వత ఫండ్ కు గాను లక్ష రూపాయలు విరాళంగా అందజేసిన నంద్యాల జిల్లా గోపవరం గ్రామానికి చెంది ప్రస్తుతం కర్నూలు లో నివాసముంటున్న డొందపాటి రాజులు యాదవ్,రిటైర్డ్ లెక్చరర్ ని శ్రీకృష? జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు జే.వి.కృష?య్య యాదవ్,అయ్యన్న యాదవ్,రిటైర్డ్ ప్రిన్సిపాల్ వి.నాగేశ్వరరావు యాదవ్,శ్రీరాములు యాదవ్,ఎన్.శేఖర్ యాదవ్, మరియు యాదవ పెద్దలు బి.తిమ్మయ్య యాదవ్ గారు,సోమన్న యాదవ్ శాలువ,మెమెంటో తో రాజులు ని ఘనంగా సన్మానించారు.సన్మాన కార్యక్రమం నకు విచ్చేసిన యాదవులందరూ రాజు ని శాలువలతో గొప్పగా సన్మానించారు. శ్రీకృష? జయంతి ఉత్సవ కమిటీ గత 10 నెలలుగా శాస్విత ఫండ్ కోసం చేస్తున్న కృషిని,వారి ప్రయత్నాలు చూసి ఇన్స్పైర్ అయి తనకు తాను గా దొండపాటి రాజులు యాదవ్ లక్ష రూపాయలు విరాళంగా ప్రకటించడమే గాక వెంటనే డబ్బు అందజేసి యాదవ జాతి కి ఆదర్శంగా నిలిచారు. యాదవులకు గొప్ప సాంస్కృతిక కార్యక్రమం అయిన శ్రీకృష? జయంతి నీ ఘనంగా నిర్వహించడానికి యాదవులంతా రాజు గారి దాన గుణాన్ని, త్యాగాన్ని ఆదర్శంగా తీసుకుని శ్రీకృష? జయంతి ఉత్సవ కమిటీ కి తమ వంతు ఆర్థిక సహాయం అందజేయాలని వక్తలు తన సందేశంలో తెలిపారు.ఈ కార్య క్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి మహిళా నాయకురాలు విజయలక్ష్మి యాదవ్, కార్య వర్గ సభ్యులు తిక్కన యాదవ్, ఏమ్.ఈ.ఓ.ఓంకార్ యాదవ్,శ్రీధర్ యాదవ్, నారాయణ యాదవ్,బాలకృష? యాదవ్,రిటైర్డ్ టీచర్ బాలమద్దయ్య యాదవ్, సౌరయ్య యాదవ్,పుల్లయ్య యాదవ్,సుబ్బారాయుడు యాదవ్,మొదలగు వారు పాల్గొన్నారు.



# చాగలమర్రి లో లాల్ బహదూర్ శాస్త్రికి ఘన నివాళి



**చాగలమర్రి. జనవరి 11 . .పల్లె వెలుగు** స్వాతంత్ర సమరయోధులు లాల్ బహదూర్ శాస్త్రి 125వ వర్ధంతి సందరరేగా మండల కేంద్రమైన చాగలమర్రిలో తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ బీసీ సెల్ స్పోక్ పర్సన్ సల్ల నాగరాజు నివాసంలో టిడిపి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ మన దేశ రెండవ ప్రధానమంత్రి , భారతదేశ స్వాతంత్ర్యోద్యమం లో ప్రముఖ పాత్రధారి, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడు. అతను 1920లలో భారత స్వాతంత్ర్యోద్యమంలో తన స్నేహితుడు నితిన్ ఎస్లావత్ తో కలసి చేరాడు. మహాత్మా గాంధీ ప్రభావంతో అతను మొదట మహాత్మా గాంధీకి, తరువాత జవహర్ లాల్ నెహ్రూకు నమ్మకస్థుడైన అనుచరుడయ్యాడు. 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అతను భారతదేశ ప్రభుత్వంలో చేరి జవహర్ లాల్ నెహ్రూ ప్రభుత్వంలో మొదట రైల్వే మంత్రిగా (1951%--%56) తరువాత హోంమంత్రిగా భాధ్యతలను కూడా చేపట్టాడు. శాస్త్రి నెహ్రూకి విధేయుడు. అలాగే నెహ్రూ, శాస్త్రికి ఎంతో ఇష్టమైనవాడు అయినప్పటికీ పార్టీలో గట్టి ప్రతిపక్షాన్ని ఎదుర్కొన్నాడు. కానీ నెహ్రూతో సాన్నిహిత్యం కారణంగా అతను తరువాత కాలంలో ప్రధానమంత్రి కాగలిగాడు. అతను 1965 ఇండో-పాకిస్థాన్ యుద్ధం కాలంలో దేశాన్ని నడిపించాడు. అతని నినాదం "జై జవాన్ జై కిసాన్" యుద్ధ సమయంలో బాగా ప్రాచుర్యంలోనికి వచ్చి ప్రస్తుత కాలం వరకు ప్రజల హృదయాల్లో గుర్తుండి పోయేలా నించిపోయారని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నర్సింహులు, వీరం రెడ్డి భాస్కర్ రెడ్డి , టైలర్ చోటు , మహబూబ్ బాషా , బాల దస్తగిరి, కాశినేని ఓబులేసు, అబ్దుల్లా, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ప్రోద్బలంతో కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోతున్నారు: కవిత




సీఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలంతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోతున్నారని, దాడులకు తెగబడుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ డీఎన్ఏలోనే ద్వేషం, హింస, విధ్వంసం ఉన్నాయని మండిపడ్డారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి ఘటనపై కవిత స్పందించారు. బీఆర్ఎస్ పార్టీని రాజకీయంగా ఎదుర్కోలేక కాంగ్రెస్ నాయకులు హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ దాడి పిరికిపంద చర్య అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చెబుతున్న మొహబ్బత్ కీ దుకాన్ ఇదేనా? అని ప్రశ్నించారు. ఇలాంటి హింసా రాజకీయాలను తెలంగాణ తిరస్కరిస్తుందన్నారు. హింసకు, విధ్వంసకర చర్యలకు తెలంగాణలో తావులేదన్నారు. కాంగ్రెస్ పార్టీ తన యువజన విభాగాన్నిగూండాల విభాగంగా తీర్చిదిద్దుతోందన్నారు. ఇలాంటి సిగ్గుమాలిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారన్నారు

# 1997- 98 సంవత్సరానికి చెందిన పదవ తరగతి (జడ్పీహెచ్ స్కూలు) పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**దేశ, విదేశాల నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చి సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు**

**పేదరికం విద్యకు అడ్డు కాకూడదు- ఉపాధ్యాయ బృందం**

**విద్య నేర్పిన గురువులకు ఘన సన్మానం చేసిన పూర్వ విద్యార్థులు**



**వెలుగోడు జనవరి 11పల్లె వెలుగు** వెలుగోడు పట్టణ జిల్లా పరిషత్ పాఠశాల 1997-98 సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు శనివారం అపూర్వంగా కలుసుకున్నారు. ముందుగా ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు బాణాసంచా కాల్చుతూ బాజా భజంత్రీలతో పొట్టి శ్రీరాములు సెంటర్ నుండి పాఠశాల వరకు ఘన స్వాగతం పలికారు.సరస్వతి విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఉపాధ్యాయులచే జ్యోతి ప్రజ్వలన చేయించారు.అనంతరం వెలుగోడు జిల్లా పరిషత్ పాఠశాలల లో ఉపాధ్యాయులుగా ,నాన్ టీచింగ్ స్టాఫ్ గా విధులు నిర్వహిస్తూ మృతి చెందిన వారికి అదేవిధంగా పాఠశాలలో చదువుకొని మృతి చెందిన వారందరి ఆత్మ శాంతి కోసం రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం పాఠశాల హెచ్ఎం సత్యనారాయణ విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు సుబ్బయ్య, రంగారెడ్డి, సత్యనారాయణ ప్రస్తుత ప్రధానోపాధ్యాయుడు. మక్బుల్ భాష ,ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి ,శివకుమార్, ఈశ్వరయ్య ,సుదర్శనం, మహమ్మద్ ఇక్బాల్, రాజు, రవి శంకర్ శర్మ ,రామకృష?, నర్సింహులు మాట్లాడుతూ . ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ చెట్టు నీడలో అన్న సినీ గేయం ఈ విద్యార్థులకు సరిపోతుం దన్నారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థులకు నైతిక విలువలతో కూడినటువంటి విద్యను అందిం చాలన్నారు.జన్మనిచ్చిన తల్లిదండ్రులను, పాఠాలు చెప్పిన గురువులను, చదువుకున్న పాఠశాలను, పుట్టిన ఊరుని ఎప్పటికీ మరువరాదు అన్నారు.విద్యకు పేదరికం అడ్డు కాకూడదు అన్నారు.ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి అమెరికా, దక్షిణాఫ్రికా, భారత దేశంలోని నలుమూలల నుండి తమ మిత్రబృందాన్ని కలుసుకోవడానికి పూర్వ విద్యార్థులు తరలి వచ్చారు.మిత్ర బృందం ఒకరినొకరు పరిచయం చేసుకొని ఆనందంగా చదువుకున్న పాఠశాలలో కలియ తిరిగారు.మిత్ర బృందం తాము చదువుకున్న సమయంలో చేసిన అల్లర్లు ఉపాధ్యాయులచే తిన్న తిట్లు, దెబ్బలను గుర్తు చేసుకుంటూ ఆనంద లోకంలో మునిగిపోయారు.అనంతరం పాఠాలు నేర్పిన గురువులను దుశ్శాలువలు పూలమాలలు మెమొంటోలతో ఘనంగా సన్మానించారు.తదుపరి మిత్ర బృందానికి మెమొంటోలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు జయరామిరెడ్డి, సుల్తాన్ మొహిద్దిన్, శ్రీనివాసులు, శ్రీరాములు, నారాయణ లతోపాటు ఆర్గనైజర్లు గోవర్ధన్ రెడ్డి ,హేమంత్ కుమార్, జాకీర్, మదన్ ,రవి నాయక్, చాంద్, బాషా, సుమిత్ర ,గుల్జార్ భాను, ఎల్లా శేషయ్య, సుధాకర్, రాజశేఖర్, వెంకటేష్, చిన్న,సుమిత్ర, సరిత, జయమ్మ,స్వరూప మరియు మిత్రబృందం వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



## మద్దురులో వైకుంఠ ఏకాదశి అనంతరం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామీ కళ్యాణం రమణీయం కమనీయం

**చాగలమర్రి. జనవరి 11 .పల్లె వెలుగు** నంద్యాల జిల్లా ఆళ్ళగడ్డ నియోజకవర్గం చాగలమర్రి మండలం మద్దూరు గ్రామంలో పూజారులు కిషోర్ శర్మ , సాయి శ్రావణ్ శర్మ వేదమంత్రాలతో శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు.ప్రతి సంవత్సరం వైకుంఠ ఏకాదశి సంధర్భంగా ఆలయములో కల్యాణం జరుగుతుందని తెలిపారు. కళ్యాణం చూడటానికి భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఉభయదాతల ఆధ్వర్యములో కళ్యాణం నిర్వహించడం జరిగిందని ఆలయ అధ్యక్షుడు నరసయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో భక్తులు , గ్రామ ప్రజలు , మహిళలు , తదితరులు పాల్గొన్నారు.



## వరి కొయ్యలను కాల్చొద్దు..

**భూసార పరిరక్షణ మన బాధ్యత ఏఓ ...**



**వెలుగోడు జనవరి 11 పల్లె వెలుగు** వెలుగోడు మండలంలో ప్రస్తుతం రైతులు రబీ సీజన్ సాగుకు సన్నద్ధమవుతున్నారు ఖరీఫ్ సీజన్లో కోసిన వరి కొయ్యలకు రైతులు నిప్పంటిస్తున్నారు అని వెలుగోడు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. వారు మాట్లాడుతూ.. వరి కోయలు కాల్చడం వలన భూమిలో పంటకు ఉపయోగమయ్యే క్రిమికీటకాలు చనిపోతాయని, పంటకు తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. వరి కొయ్యలను కాల్చడం ద్వారా కలిగే నష్టాలు వరి మొదళ్లను కాల్చడం వల్ల మంటలు ఎగబడి వేడి తీవ్రతకు సూక్ష్మజీవులు చనిపోతాయి. ఆశించిన మేర వరి పంట దిగుబడి రాదు.వరి మొదళ్లలో నత్రజని, భాస్వరం, పొటాషియంతో పాటు సూక్ష్మజీవులు ఉంటాయి. మొదళ్లను కాల్చడం వల్ల ఈ పోషకాలు నేలలో కలవకుండా మంటకు మాడిపోతాయి. తరచుగా గడ్డి కాల్చే పొలాల్లో నేల కోతకు గురవుతుంది. తద్వారా నేలపైన ఉండే సారవంతమైన పొర కొట్టుకు పోతుంది.పొలంపై గడ్డి తగలపెట్టడం వల్ల కాలుష్యం ఏర్పడుతుంది. గ్లోబల్ వార్మింగ్ ఏర్పడి వాతావరణం ఉష్ణో?గ్రతలు పెరిగే అవకాశం లేకపోలేదు.గడ్డి తిని బతికే కీటకాలు, పశువులకు ఆహార కొరత ఏర్పడే అవకాశం ఉంది.

వరి మొదళ్లను కలియదున్నడం వల్ల కలిగే లాభాలు..భూమిలో సూక్ష్మజీవులు వృద్ధి చెందుతాయి.నేలకు సేంద్రియ పదార్థం అందుతుంది. యూరియా, డీఏపీ, పొటాష్ వేయడం వల్ల ఎంత ప్రయోజనం చేకూరుతుందో నేలకు అంత సేంద్రియ పదార్థం అందుతుంది.నేల కోతకు గురి కాకుండా ఉంటుంది.భూమికి నీటిని, పోషకాలను నిల్వ ఉంచే గుణం పెంచుతుంది. వాయు కాలుష్యం జరగకుండా ఉంటుంది.వరిగడ్డి మొదళ్లు పశువులకు మేతగా ఉపయోగపడుతుంది. వరి కొయ్యలు కుళ్లడంతో పంటకు ఎరువుగా ఉపయోగపడి దిగుబడులు పెరిగే అవకాశం ఉంటుందని కావున రైతులు వరి కొయ్యలను కాల్చవద్దని భూసార పరిరక్షణ మన బాధ్యత అని ఏవో పవన్ రైతులను కోరారు.

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన

**-నంద్యాల జిల్లా ఎస్పీ**





**నంద్యాల ప్రతినిధి. జనవరి 11 . పల్లె వెలుగు** ):గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నంద్యాల జిల్లా పాణ్యం మండలం కందికాయపల్లే గ్రామంలో ప్రపంచంలోనే మొదటిది,పెద్దది అయిన గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ సందర్శనకు విచ్చేసిన సందఠరేగా హెలిప్యాడ్ వద్ద స్వాగతం నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పలికారు.

## ప్రాజెక్టును సందర్శిస్తున్న సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు



**నంద్యాల ప్రతినిధి. జనవరి 11 . .పల్లె వెలుగు** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నంద్యాల జిల్లా పాణ్యం మండలం కందికాయపల్లే గ్రామంలో గల గ్రీన్ కో ప్రాజెక్టును సందర్శిస్తున్న సందఠరేగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగింది.ఈ సందఠరేగా జిల్లా ఎస్పీ హెలిప్యాడ్ , వ్యూ పాయింట్ పవర్ హౌస్ మరియు గ్రీన్ కో ప్రాజెక్ట్ లో ఉపముఖ్యమంత్రి పర్యటించే ప్రదేశాలను సందర్శించి భద్రత ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.



# రేనాటి పోరాట యోధుడు వడ్డే ఓబన్న

**వైభవంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు**

**రాష్ట్ర పండుగగా నిర్వహించడం అభినందనీయం**

**మంత్రి సవితమ్మకు ప్రత్యేక ధన్యవాదాలు**

**ఫలించిన వడ్డెరుల సమిష్టి కృషి**

**రాష్ట్రస్థాయి వడ్డే ఓబన్న జయంతికి హాజరైన బి.వి.యన్ రాజు, శివకృష?**

**నంద్యాల ప్రతినిధి జనవరి 11 పల్లె వెలుగు** )ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి ముందే స్వాతంత్ర పోరాటం చేసిన రేనాటి పోరాటయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం చాలా అభినందనీయమని

నంద్యాల జిల్లా అధ్యక్షులు బి వి ఎన్ రాజు ఉపాధ్యక్షులు శివకృష? పేర్కొన్నారు. శనివారం

గుంటూరు నియోజకవర్గం ఏ1 ఫంక్షన్ హాల్ లో కూటమి ప్రభుత్వం తరుపున అధికారికంగా రాష్ట్ర స్థాయి వడ్డే ఓబన్న జయంతి ఉత్సవ మహొూత్సవ కార్యక్రమానికి నంద్యాల జిల్లా నుంచి హాజరయ్యారు . పోరాటయోధుడు వడ్డే ఓబన్న జయంతి రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించటానికి కారణమైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ఏబీఓఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బాల నరసింహుడు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.రేనాటి వీరుడు వడ్డే ఓబన్న జయంతి ని రాష్ట్ర పండుగగా నిర్వహించడానికి బిసి ల తరుపున ఎంతో శ్రమించి కృషి చేసిన బీసీ శాఖ మంత్రి సవితమ్మ కి ప్రతేకమైన ధన్యవాదములు తెలిపారు.జిఓ విడుదల కోసం మా వడ్డెర కమ్యూనిటీ తరుపున ఎంతో శ్రమించిన బీసీ వెలౌరే డైరెక్టర్,సెక్రటరీ తోపాటు వెలౌరే బోర్డు ఎంప్లాయిస్ కు నంద్యాల జిల్లాకి అఖిల భారత వడ్డే ఓబన్న సేవాసమితి తరుపున ప్రతేక ధన్యవాదములు తెలిపారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మకు వడ్డెర సంఘం తరపున ప్రత్యేక ధనం తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షులు బి.వి.ఎన్. రాజు, ఉపాధ్యక్షులు శివకృష?, కుంచెపు చిన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లికార్జున,ప్రచార కార్యదర్శి కేతన సురేష్ మరియు వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.



## కేజ్రీవాల్! గెలిచేందుకు మాకు మా కమలం గుర్తు చాలు: బీజేపీ నేత

ఎన్నికల్లో విజయం సాధించాలంటే ఆమ్ ఆద్మీ పార్టీకి ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరో చెప్పాలేమో... కానీ తమ పార్టీ విజయానికి కమలం గుర్తు చాలని బీజేపీ నేత ఆర్పీ సింగ్ అన్నారు. ఇటీవల ఢిల్లీ సీఎం అతిశీపై బీజేపీ నేత రమేశ్ బిధూరి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో కేజ్రీవాల్ మాట్లాడుతూ... రమేశ్ బిధూరిని బీజేపీ సీఎం అభ్యర్థిగా ప్రకటిస్తుందేమోనని ఎద్దేవా చేశారు. ఈ వ్యాఖ్యలపై ఆర్పీ సింగ్ స్పందించారు. ఢిల్లీ మద్యం కేసులో బెయిల్ మంజూరు చేసిన సమయంలో కోర్టు పెట్టిన షరతులను కేజ్రీవాల్ గుర్తుంచుకోవాలన్నారు. కేజ్రీవాల్ ఎప్పుడూ సీఎం అభ్యర్థి గురించే మాట్లాడుతున్నారన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి తానే సీఎం అభ్యర్థిని అని... బీజేపీ నుంచి ఎవరు అని ఆయన ఆలోచిస్తున్నారని, కానీ కోర్టు పెట్టిన షరతుల ప్రకారం ఆయన సీఎం కాలేరన్నారు

## సంక్రాంతి పర్వదినాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి

**కొత్తపల్లి: జనవరి 11 .పల్లె వెలుగు** మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు అందరూ సంక్రాంతి పర్వదినాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ కేశవ అన్నారు. శనివారం స్థానిక పోలీసు స్టేషన్లో విలేకర్లతో మాట్లాడారు. గ్రామాలలో సంక్రాంతి పర్వదినాన్ని జరుపుకొనేందుకు ఇతర ప్రాంతాల నుంచి ప్రతి ఒక్కరు స్వంతగ్రామాలకు వస్తారన్నారు. అందరూ కలసికట్టుగా కుల మతాలకు అతీతంగా పండుగను జరుపుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఎవ్వరు కూడా పండుగరోజున ఎటువంటి అల్లర్లు, గొడవలు, గర్షణలకు పోకుండా ఉండాలని సూచించారు. గ్రామాల్లో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే ఆటలపోటీలు, ఇతర క్రీడాపోటీలకు ఎటువంటి అల్లర్లు జరగుకుండా ఉత్సవ కమిటీ సభ్యులు చూసుకోవాలని తెలిపారు.

# రపంచస్థాయిలో ప్రతిషా'త్మకమైన ప్రాజెక్టు గ్రీన్కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్




## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**కర్నూలు పల్లె వెలుగు** ప్రపంచస్థాయిలో ప్రతిషా'త్మకమైన ప్రాజెక్టు గ్రీన్కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు..

శనివారం కర్నూలు జిల్లా పర్యటన లో భాగంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఓర్వకల్లు మండలం గని సమీపంలో ఉన్న సోలార్ పార్క్, గ్రీన్కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ ను హెలికాప్టర్ లో ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు.. అనంతరం గ్రీన్కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ లోని హెలిప్యాడ్ కు చేరుకుని పరిశీలించారు.. అప్పర్ రిజర్వాయర్, అప్పర్ ఇన్ టేక్ పాయింట్, ప్రాజెక్ట్ సైట్,పవర్ హౌస్ తదితర ప్రాంతాలను క్షుణ?ంగా పరిశీలించారు.. ప్రాజెక్ట్ పనితీరు, రెన్యువబుల్ ఎనర్జీ ఉత్పత్తి గురించి కంపెనీ యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు..

అనంతరం డిప్యూటీ సిఎం పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులలో గ్రీన్ కో కంపెనీ కి చాలా ప్రతిష్టాత్మకమైన పేరు ఉందన్నారు....ఈ కంపెనీ ఇప్పటివరకు భారతదేశంలో లక్షన్నర కోట్లు పెట్టుబడి పెట్టారన్నారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ. 30 వేల కోట్లు పెట్టుబడి పెట్టారన్నారు.. ఇవి కాకుండా అదనంగా మరో రూ. 20 వేల కోట్లు పెట్టుబడులు పెట్టబోతున్నారన్నారు.. 12,000 మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు కల్పించారని, పరోక్షంగా 50 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు... పిన్నాపురం ప్రాజెక్ట్ కు ఇప్పటివరకు రూ. 12 వేల కోట్లు పెట్టుబడి పెట్టారన్నారు.. అదనంగా మరో రూ.10 కోట్లు పెట్టుబడి పెట్టనున్నారన్నారు...

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత రెండు దశాబ్దాలుగా ఐటీ, తర్వాత గ్రీన్ ఎనర్జీ పై ద ృష్టి పెట్టారన్నారు..2021 సంవత్సరంలో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు చాలా వేగవంతంగా ముందుకు వెళుతుందన్నారు.. ఈ ప్రాజెక్టు లో అటవీ శాఖకి సంబంధించి ఏవో ఉల్లంఘనలు జరిగాయని వార్తలు వచ్చిన నేపథ్యంలో ప్రాజెక్టును చూసేందుకు వచ్చానన్నారు .. ఉమ్మడి జిల్లాలో పిన్నాపురం ప్రాజెక్టు మొత్తం 2 వేల 800 ఎకరాలలో ఉందన్నారు.. ఇందులో కంపెనీ ప్రభుత్వం నుండి లేదా రైతుల నుండి 1700 ఎకరాల భూమిని కొనిందన్నారు...

కేంద్రం అనుమతితో 365 హెక్టార్ల అటవీ భూమిని కంపెనీ కొనుగోలు చేసిందన్నారు..ఇందుకోసం కాంపెన్సేటరీ యాక్ట్ కింద 365 హెక్టార్ల భూమిని నెల్లూరు లో ఇవ్వడంతో పాటు అటవీ మొక్కల పెంపకానికి అదనంగా 36 కోట్ల రూపాయలను కూడా ఇచ్చారన్నారు.. ఈ ప్రాజెక్టు లో రెవెన్యూ, అటవీ శాఖ మధ్య 45 హెక్టార్ల భూమికి సంబంధించి కొంత వివాదం ఉందని, ఈ సమస్యను పరిష్కరించాలని కేంద్రం ద ృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందన్నారు..ఇలాంటి సమీక ృత ప్రాజెక్టు దేశంలో మరోచోట లేదని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు..

ఈ స్థాయిలో భారీ ప్రాజెక్టును నిర్మించడం చాలా గొప్ప విషయమని తెలిపారు..భవిష్యత్తులో ఈ ప్రాజెక్టు పర్యాటక కేంద్రంగా మారుతుందన్నారు.. ..

ఈ ప్రాజెక్టు నిర్వహణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి స్థాయిలో సహకరిస్తాయని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు.. చిన్న చిన్న సమస్యలుంటే వాటిని పరిష్కరిస్తామని తెలిపారు..అవసరమైతే ముఖ్యమంత్రి ద ృష్టికి తీసుకువెళతామని తెలిపారు.. భారతదేశంలోనే ప్రధాన మంత్రి ప్రత్యేకించి వన్ నేషన్ – వన్ ఎనర్జీ" కాన్సెప్ట్ ద్వారా మన ఎనర్జీ అవసరాలను మనమే సమకూర్చుకునేలా చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో ఈ ప్రాజెక్టు ద్వారా వచ్చిన ఎనర్జీని విదేశాలకు కూడా విక్రయించి ఫారిన్ ఎక్స్చేంజ్ రెవెన్యూ వచ్చేందుకు అవకాశం ఉందన్నారు.. ఈ ప్రాజెక్టు కర్నూలు, నంద్యాల జిల్లాలకే కాక మొత్తం భారతదేశానికి పేరు తెచ్చే ప్రాజెక్టు అని పేర్కొన్నారు.. అదే విధంగా కార్పొరేట్



సోషల్ రెస్పాన్సిబిలిటీ క్రింద గ్రామాల్లో ఆర్గానిక్ ఫార్మింగ్, పాలిటెక్నిక్, ఐటిఐ విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఆవుల సంతతి పెంచేలా గోకులాలు ఏర్పాటుచేయాలని, స్థానిక గ్రామాలకు సహకరించాలని, పాఠశాలకు కూడా అవసరమైన సదుపాయాలు కల్పించేలా చూడాలని గ్రీన్ కో యాజమాన్యాన్ని విజ్ఞప్తి చేశారు. రాళ్లు, రప్పలు ఉన్న స్థలంలో దేశం గర్వించదగ్గ సంస్థను ఏర్పాటు చేసి వేల మందికి ఉపాధి అవకాశాలు ఇవ్వడం జరిగిందని గ్రీన్ కో సంస్థ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారుగా 43 లక్షల ఇళ్లలో, నెలకు 200 యూనిట్ల వరకు ఇవ్వగలిగే సామర్థ్యం ఉందని, వ్యవసాయానికి సంబంధించి రాష్ట్రంలో 50 శాతం లోడ్ తీర్చగలదని,రాష్ట్రానికి అవసరమైన మూడవ వంతు ఎనర్జీని ఈ ప్రాజెక్టు తీర్చే అవకాశం ఉంటుందన్నారు. కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాలలో ప్రభుత్వ, అటవీ శాఖ భూములు చాలావరకు అన్యాక్రాంతం అయ్యాయని, వీటికి సంబంధించి అన్ని జిల్లాల్లో త్వరలోనే స్పెషల్ డ్రైవ్ పెట్టేందుకు చర్యలు చేపడతామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు..

విలేకరుల సమావేశంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, గ్రీన్ కో సంస్థ ఎండి చలమలశెట్టి అనిల్ కుమార్, కర్నూలు జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, గ్రీన్ కో ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస రావు, సీఈవో క ృష?, నంద్యాల, కర్నూలు జిల్లాల డి ఎఫ్ ఓ లు పాల్గొన్నారు.

# ఘనంగా వడ్డే ఓబన్న జయంతి



**నంద్యాల ప్రతినిధి. జనవరి 11 .పల్లె వెలుగు** :నంద్యాల స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి నీ ఘనంగా బీసీ వెలోరే అహ్మద్ ఆధ్వర్యంలో వడ్డెర కులస్తులు జాతీయ కార్యదర్శి శిల్పి సుబ్బరాయుడు ఏపీ వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు ఓర్సు రామసుబ్బయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగుల గోపాలు డీలర్ వెంకటసుబ్బయ్య మాజీ కౌన్సిలర్ మంజుల సుబ్బరాయుడు బహుజన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మందుల సుబ్బరాయుడు వడ్డే శీను కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి చెల్లా వెంకటేష్ విలేకరుల సమావేశంలో చల్ల వెంకటేష్ మాట్లాడుతూ వడ్డే ఓబన్న జనవరి 11న రేనాటి ప్రాంతంలో జన్మించారు అని అన్నారు ఓవన్న సంచార జాతి బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధీనంలో ఉన్న సమయంలో రేనాటి పాలగాళ్లకు ప్రారంభమైన విషయాలలో ఘర్షణలకు సాయుధ పోరాటాలుగా మారాయని అన్నారు పోరాటాలలో ముఖ్యమైనది నొసం పాలే గాడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయదా పోరు ఈ భయంకర పోరులో సైన్యాధ్యక్షుడిగా వడ్డే ఓవన్న పోషించిన విరోచిత పాత్రను చరిత్రలో తక్కువ చేయడం అంతంత దురద ృష్టకరమని అన్నారు.భయం ఎరగని వడ్డెర్లకు సంచార తెగలపైన నడిపించి దట్టమైన నల్లమల అడవులలో సైతం కంపెనీ సైన్యాన్ని ఊచ కోత కోసి



ఉరుకులు పెట్టించడంలో ముఖ్యపాత్ర పోషించిన వీరుడు వీరుడు నంద్యాల జిల్లాలో ఎక్కడన్నా గాని వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు .ఈ సమావేశంలో బీసీ వెలోరే సురేష్ బీసీ వెలోరే అధికారులు వడ్డే మనోజ్ వడ్డే పల్లపు రాము చక్రి పల్లపు సుబ్బరాయుడు వడ్డె రాఘవేంద్ర వడ్డే రమణ వడ్డ రామాంజులు పలుకూరు చెల్లమదిలేటి సుంకన్న తదితరులు పాల్గొన్నారు

# ముగ్గుల పోటీలు.-బిజెపి.



**పాములపాడు జనవరి 11 పల్లె వెలుగు** మండల కేంద్రమైన పాములపాడు లో సంక్రాంతి పురస్కరించుకొని ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు మండల బిజెపి అధ్యక్షులు రాయపాడు మురళీమోహన్ తెలిపారు. భారతీయ సంస్క ృతికి చిహ్నంగా ఉండే సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ భోగి పండుగ రోజున 9 గంటలకు నిర్వహించే ఈ పోటీల్లో మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ప్రథమ, ద్వితీయ, త ృతీయ బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. మండల అధికారులను, ప్రజాప్రతినిధులను అతిథులుగా ఆహ్వానించినట్లు ఆయన తెలిపారు. అలాగే ముగ్గుల పోటీలలో పాల్గొనే ప్రతి మహిళకు ఓ గిఫ్ట్ ఇవ్వబడునని తెలిపారు. సంస్క ృతి సాంప్రదాయాలను గ్రామీణ ప్రాంత మహిళలకు మరింత చెరువు అయ్యేలా సంక్రాంతి ముగ్గుల పోటీలను జరపటం ఆనవాయితీగా వస్తుందన్నారు . ఇందులో భాగంగానే పాములపాడు మండల కేంద్రంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. పాములపాడు తాసిల్దార్ , సుభద్రమ్మ ఎస్సై సురేష్ కుమార్ లను అతిథులుగా ఆహ్వానించినట్లు వెల్లడించారు. ముత్యాల ముగ్గుల పోటీలలో పాల్గొను ఆసక్తి కలిగిన మహిళలు వారి పేరును 11వ తేదీ (శనివారం) లోపు నమోదు చేసుకోవాలని తెలిపారు. సెల్ నెంబర్ 8686672818 కాల్ చేసి నమోదు చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, రామక ృష?, ఆవులయ్య, హేమచంద్ర, భాస్కర్, రమేష్, చంద్రారెడ్డి, శ్రీనివాసులు, తెలుగు మురళి, సోములు తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలం జనవరి 11 పల్లె వెలుగు** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ( 11.01.2025) శ్రీ అమ ృతాసింగ్ మరియు వారి బ ృందం, హైదరాబాద్ వారిచే సంప్రదాయ న ృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ న ృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో వినాయక కౌత్వం, గణేశపంచరత్నం, శివశివ శంకరా, ఓంకారనాదం, అఖిలాండేశ్వరి, అంబాపరమేశ్వరి తదితర గీతాలకు విద్యశ్రీ, గగన, క్షేత్ర, అనంతిక, శ్రావణి, ప్రతిక్ష, ప్రజ్ఞ్య, ఆరాధ్య, అక్షర, అద్వైత తదితరులు న ృత్యప్రదర్శన చేయనున్నారు. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా 56 నిత్యకళారాధన నిర్వహించబడుతున్నాయి. కార్యక్రమాలు

# ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గారికి ఆత్మీయ స్వాగతం



**కర్నూలు,పల్లె వెలుగు .......**కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలంలోని గని గ్రీన్ కో సోలార్ పార్క్, గ్రీన్ కో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు పరిశీలన కోసం ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ విజయవాడ నుండి ప్రత్యేక విమానంలో ఓర్వకల్లు ఎయిర్ పోర్టుకు మ.12:55 గం.లకు చేరుకున్నారు. ఓర్వకల్లు ఎయిర్ పోర్టులో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు, ఎమ్మిగనూరు శాసనసభ్యులు జయ నాగేశ్వర రెడ్డి, కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి, జిల్లా ఎస్పీ బిందు మాధవ్, గ్రీన్ కో సిబ్బంది, ఎయిర్పోర్ట్ డైరెక్టర్ విద్యాసాగర్, డిఎస్పీ వెంకట రామయ్య తదితరులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా ఓర్వకల్లు ఎయిర్ పోర్టు నుండి హెలికాప్టర్ లో గ్రీన్ కో సోలార్ పార్క్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు సైట్ ఏరియల్ వ్యూ కోసం ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గారు బయలుదేరి వెళ్లారు. గ్రీన్ కో సోలార్ పార్క్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు పర్యటన కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించుకొని సా.5గం.లకు ఓర్వకల్లు ఎయిర్ పోర్ట్ నుంచి గన్నవరం విమానాశ్రయానికి ఉప ముఖ్యమంత్రి బయలుదేరి వెళ్లారు.

**ఉప ముఖ్యమంత్రికి సాదర వీడ్కోలు**

తిరుగు ప్రయాణంలో ఉప ముఖ్యమంత్రి గారికి జిల్లా ఎస్పీ జి.బిందు మాదవ్ ఘన వీడ్కోలు పలికారు

# ఘనముగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు



**జూపాడుబంగ్లా జనవరి 11 పల్లె వెలుగు** మండల పరిధిలోని తరిగోపుల గ్రామంలో శనివారము వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసిఘనంగా నివాళులర్పించారు. అనంతరం అందరికీ మిఠాయిలు పంచి పెట్టారు ఈ సందరరేగా టిడిపి నాయకులు నారాయణరెడ్డి, సి. గిరీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరాటంలో వడ్డే ఓబన్న సైన్యాధ్యక్షునిగాను పనిచేశారని గుర్తు చేశారు. ఆయన బ్రిటిష్ పాలకులను గడగాలాడించిన మహావీరుడు అని కొనియాడారు . రైతులపై బ్రిటిష్ వారు విధించిన పన్నులకు వ్యతిరేకంగా 1845లో వడ్డే ఓబన్న నేత ృత్వంలో ఉద్యమము కొనసాగిందని ఆ ఉద్యమంలో వడ్డే ఓబన్న నా కీలక పాత్ర పోషించారన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ప్రతిఘటించి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం అనేక పోరాటాలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహేశ్వర్ రెడ్డి సి యుగంధర్ రెడ్డి, వడ్డే దుబ్బ వెంకటేశ్వర్లు, వడ్డే సుంకన్న, వడ్డే పాపారాయుడు, వడ్డే బీసన్న, వడ్డే శేఖర్, వడ్డే రంగస్వామి, ధర్మరాజు, రామక ృష?, వడ్డే ఎల్లయ్య, సాకలి నాగేశ్వరరావు, వడ్డే అర్జున్, వడ్డే బాబు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీటీసీ మృతి..
# పలువురు ప్రముఖులు సంతాపం

**చాగలమర్రి, జనవరి 11 పల్లె వెలుగు** ప్రముఖ పారిశ్రామికవేత్త ఎన్ఎండి హరీష్ సోదరుడు రహమతుల్లా సతీమణి మాజీ ఎంపీటీసీ హమీదా బేగం శనివారం అనారోగ్యంతో మ ృతి చెందారు. మాజీ ఎంపిటిసి హమీదా బేగం మ ృతదేహం వద్ద సంతాపం తెలిపిన తర్వాత తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ స్పోక్ పర్సన్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. నాగరాజు వెంట అమీర్, రఫీ యుద్దీన్, భాస్కర్ రెడ్డి, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.



# కే మార్కాపురం గ్రామంలో గడ్డివాము దగ్ధ



**కర్నూలు పల్లె వెలుగు** . కల్లూరు మండలం కే మార్కాపురం గ్రామంలొ ఈరోజు సాయంత్రం నాలుగు గంటల బోయ రేముడూరు వెంకటేశ్వర్లు వరిగడ్డి వామును గుర్తుతెలియని వ్యక్తులు గడ్డివామును దగ్ధం చేశారు. వారికి ఆస్తి నష్టం సుమారు 40.000 వేల రూపాయలు నష్టం జరిగింది . కల్లూరు మండల టిడిపి అధ్యక్షులు రామాంజనేయులు వెంటనే స్పందించి ఫైర్ స్టేషన్ తెలియపరిచి వెంటనే మంటలు ఆర్పేందుకు ప్రయత్నం మండలంలో గడ్డివాం పూర్తిగా దగ్ధమైంది.మాట్లాడుతూ టిడిపి నాయకులను బెదిరింపులకు గురి చేస్తున్నారని దీనిపైన మేము తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన తెలియజేశారు. దీని పై వారికి కొంతమంది మీద అనుమానాలు ఉన్నాయని చెప్తున్నారు ఆర్ వెంకటేశ్వర్లు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు

# ఆళ్లగడ్డ తాలూకా లో 120 గోకులం షెడ్లు





## ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 11, పల్లె వెలుగు**

ఆళ్లగడ్డ తాలూకా కు 120 గోకులం షెడ్లు రావడం జరిగిందని, ఇప్పటివరకు 30 షెడ్లు పూర్తి అయ్యాయని, ఇందుకోసం ఆళ్లగడ్డ తాలూకా కు ప్రభుత్వం దాదాపు 2 కోట్ల 76 లక్షలు మంజూరు చేయడం జరిగిందని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పేర్కొన్నారు. శనివారం మండలం లోని కోట కందుకూరు గ్రామంలో మినీ గోకులం షెడ్ ను ఆమె ప్రారం భించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం గోకులం షెడ్లను ఎత్తేసి షెడ్లు కట్టుకున్న వారికి కూడా డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టిందని అన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత గతంలో ఎవరైతే గోకులం షెడ్డు కట్టించుకున్నారో వారికి అమౌంట్ ఇవ్వడమే కాకుండా కొత్త గోకులాలను కూడా తెచ్చి రైతులను ఎంతో ఆదుకున్న ప్రభుత్వం టిడిపి ప్రభుత్వం అన్నారు. ఆళ్లగడ్డలో వైసీపీ నాయకులు ఏమైపోయారు గుర్రాల రేసులలో డబ్బులు సంపాదించుకోవడానికి హైదరా బాద్ కి వెళ్లిపోయారన్నారని విమర్శించారు. వైసిపి నాయకులు గెలిచింది 11 సీట్లు వాళ్ళు అసెంబ్లీకి రావడం మానేశారు అసెంబ్లీకి వస్తేనే కదా సమస్య లు తెలిసేది అని ఆమె సూచించారు. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ మహబూబ్ ఖాన్, గ్రామీణ ఎస్ఐ హరిప్రసాద్ ఉపాధిహామి ఎపిఎమ్ గణేష్, టిడిపి నాయకులు మాజీ జెడ్పిటిసి చాంద్ బాషా శ్రీనివాసులు ,రామ్మోహన్ రెడ్డి, నన్నే బాయ్ గారి జిల్లాని టిడిపి నాయకులు, కార్యకర్తలు భూమా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం ఆధ్వర్యంలో మహిళల ముగ్గుల పోటీలు

### క్యాలెండర్ ఆవిష్కరణ



**నంద్యాల ప్రతినిధి. జనవరి 11 . పల్లె వెలుగు** యాదవ సంఘం ఆధ్వర్యంలో మహిళల ముగ్గుల పోటీలు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం శనివారం నిర్వహించారు.యాదవ మహిళల ముగ్గుల పోటీలు ముగ్గులలో గెలుపొందిన యాదవ మహిళలు మొదటి బహుమతి హరిప్రియ యాదవ్ రెండవ బహుమతి నికిత యాదవ్ మూడువ బహుమతి చంద్రావతి యాదవ్ నాలగవ బహుమతి శిరీష యాదవ్ ఐదవ బహుమతి లక్ష్మీదేవి యాదవ్ సాధించారు.మొదటి ప్రైజ్: 10,000/ విలువ కలిగిన వెండి ప్రమిదలు రెండు,రెండవ ప్రైజ్ : 8000/ విలువ కలిగిన,వెండి గంధపు గిన్నెలు రెండు. మూడో ప్రైజ్: 6000/ విలువ కలిగిన పుష్పం ఆకారంలో ఉన్న పసుపు కుంకుమ వెండి పూజా వస్తువు ,నాలుగో ప్రైజ్ : 4000/ విలువ కలిగిన ఇత్తడి ప్రమిదలు రెండు 13 ఇంచుల హైట్ కలిగి ఉంటాయి.ఐదవ ప్రైజ్: 2000/ విలువ కలిగిన ఇత్తడి ప్రమిదలు రెండు 9 ఇంచుల హైట్ కలిగి ఉంటాయి.ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం యాదవ్ మహిళల చైతన్యం కోసం మన హక్కులను మనం కాపాడుకోవడం కోసం ఈ కార్యక్రమంలో యాదవ్ బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సంక్రాంతి పండుగ వాతావరణంతో కోలాహలంతో నిండిపోయారు.యాదవ సంఘ సభ్యులు పృధ్వీరాజ్ యాదవ్ వాకా శివ శంకర్ యాదవ్ భోధనం చంద్రశేఖర్ యాదవ్, గోపాల్ యాదవ్, కొండ శ్రీనివాస్ యాదవ్, బుసకాని వెంకటేశ్వర్లు యాదవ్, శ్రీనివాస్ యాదవ్, మధు యాదవ్, మొదలగు యాదవ సంఘం పెద్దలు ఈ కార్యక్రమంలో



## మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి ఘనంగా 125 వర్ధంతి



**చాగలమర్రి జనవరి 12 పల్లె వెలుగు** స్వతంత్ర సమరయోధులు లాల్ బహదూర్ శాస్త్రి 125 వ వర్ధంతి సందర్భేగా మండల కేంద్రమైన చాగలమర్రి లో తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ బీసీ సెల్ ఛోక్ పర్సన్ సల్ల నాగరాజు నివాసంలో టిడిపి నాయకులు ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భేగా ఆయన మాట్లాడుతూ మన దేశ రెండవ ప్రధానమంత్రి , భారతదేశ స్వాతంత్ర్యోద్యమం లో ప్రముఖ పాత్రధారి, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడు. అతను 1920లలో భారత స్వాతంత్ర్యోద్యమంలో తన స్నేహితుడు నితిన్ ఎస్లావత్ తో కలసి చేరాడు. మహాత్మా గాంధీ ప్రభావంతో అతను మొదట మహాత్మా గాంధీకి, తరువాత జవహర్లాల్ నెహ్రూ కు నమ్మకస్తుడైన అనుచరుడయ్యాడు. 1947 లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అతను భారతదేశ ప్రభుత్వంలోచేరి జవహర్లాల్ నెహ్రూ ప్రభుత్వంలో మొదట రైల్వే మంత్రిగా (1951%--%56), తరువాత హెూంమంత్రిగా భాద్యతలను కూడా చేపట్టాడు. శాస్త్రి నెహ్రూకి విధేయుడు. అలాగే నెహ్రూ, శాస్త్రికి ఎంతో ఇష్టమైనవాడు అయినప్పటికీ పార్టీలో గట్టి ప్రతిపక్షాన్ని ఎదుర్కొన్నాడు. కానీ నెహ్రూతో సాన్నిహిత్యం కారణంగా అతను తరువాత కాలంలో ప్రధానమంత్రి కాగలిగాడు. అతను 1965 ఇండో-పాకిస్థాన్ యుద్ధం కాలంలో దేశాన్ని నడిపించాడు. అతని నినాదం "జై జవాన్ జై కిసాన్" యుద్ధ సమయంలో బాగా ప్రాచుర్యంలోనికి వచ్చి ప్రస్తుత కాలం వరకు ప్రజల హృదయాల్లో గుర్తుండి పోయేలా నించిపోయారని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నర్సింహులు వీరం రెడ్డి భాస్కర్ రెడ్డి టైలర్ చోటు మహబూబ్ బాషా బాల దస్తగిరి కాశినేని ఓబులేసు అబ్దుల్లా నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆ హెూటల్లో సిట్టింగ్ ..

## హైవే సర్వీస్ రోడ్డుపై పార్కింగ్..

### చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న పోలీసుల తీరుపై మండిపడుతున్న ప్రయాణికులు..





**శిరివెళ్ల:-** నిత్యం వాహనాల రాకపోకల రద్దీతో ఉండే హైవే సర్వీస్ రోడ్డు ప్రతిరోజు ప్రయాణం ప్రమాదకర సంకట స్థితిలో నెలకొన్నది. గంటల తరబడి హెూటల్లో తిష్ట వేసి మద్యం మాంసం తింటూ వాహన డ్రైవర్లు యజమానులు హెూటల్లో సిట్టింగ్ వేస్తు సర్వీసు రోడ్డుపై కార్లు లారీలు ఆటోలు ఇతర వాహనాలు సర్వీస్ రోడ్డు పై పార్కింగ్ చేస్తున్నారు. వేగంగా దూసుకు వచ్చే వాహనాలు ఆ హెూటల్ వద్దకు రాగానే ఒక్కసారిగా ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణం చేయాల్సి వస్తున్నదని పలు వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వెనుక నుండి దూసుకొచ్చే వాహనాలు ముందు రోడ్డుపై పార్కింగ్ చేసి అడ్డంగా ఉన్న వాహనాల మధ్య ఎటు తప్పించుకోవాలో తెలియని పరిస్థితిలో హెూటల్ వద్ద ప్రయాణించాల్సి వస్తున్నదని పలువురు భయాందోళన చెందుతున్నారు.

స్థానిక పోలీసులు హైవే సేఫ్టీ అధికారులు హైవే అంబులెన్స్ సిబ్బంది ప్రతిరోజూ గంటల తరబడి వాహనాలను సర్వీస్ రోడ్డుపై పార్కింగ్ చేస్తున్నప్పటికీ చూసి చూడ నట్లు వ్యవహరించడం వల్ల ప్రయాణికులకు ప్రాణ సంకటంగా మారిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫోర్ లైన్ లో గంటకు 120 కి పైగా వేగంతో వెళుతున్న వాహనాల ముందు ఒక్కసారిగా వాహనాన్ని సర్వీసు రోడ్డుకు చేరుకునే సమయంలో వెనుక వైపు నుండి వేగంగా వచ్చే వాహనాలు ఎక్కడ ఢీకొంటాయోనని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వాహనాలను తప్పించుకొని ప్రయాణించాల్సి వస్తున్నదని పేర్కొంటున్నారు. శిరివెళ్ల మెట్ట వద్ద గల హైవే సర్వీస్ రోడ్డు ప్రారంభంలోనే ఆటంకంగా ఉన్నప్పటికీ హైవే సేఫ్టీ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు.

సర్వీస్ రోడ్డును ఆక్రమించి పార్కింగ్ చేసి హెూటల్లో గంటల తరబడి సిట్టింగ్ వేసి మద్యం మాంసం తింటూ కాలయాపన చేస్తుంటే అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం పట్ల ప్రజలు ప్రయాణికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి హెూటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకొని సర్వీసు రోడ్డు పై వాహనాలు పార్కింగ్ చేయకుండా హైవే సేఫ్టీ మరియు పోలీస్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు వాహన డ్రైవర్లు వాహన యజమానులు సూచిస్తున్నారు.

## మహానంది పుణ్యక్షేత్రంలో

## 3 రోజులపాటు సంక్రాంతి పండుగ ఉత్సవాలు




**మహానంది,జనవరి11 పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో సంక్రాంతి పండుగ ఉత్సవాలు మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నట్లు మహానంది దేవస్థానం ఈఓ ఎన్.శ్రీనివాస రెడ్డి తెలిపారు.మహానంది దేవస్థానం కార్యాలయంలో వేదపండితులు,ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రవిశంకర్ అవధాని ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ 13న భోగి పండగ సందరేగా సాయంత్రం 5 గంటలకు చిన్నారులకు సామూహిక భోగి పళ్ల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు చిన్నారులను పిలుచుకొని వచ్చి మహానందీశ్వరుని ఆశీస్సులు పొందాలన్నారు. 14న మకర సంక్రమణం రోజున శ్రీ కామేశ్వరి మహానందీశ్వర స్వామివార్లకు ప్రత్యేక అభిషేకార్చనలు, ఉత్సవవార్లకు తిరుమంజనం సేవ,ప్రత్యేక పూజలతో పాటు హరిదాసు కీర్తనలు,గంగిరెద్దుల పూజలు జరపడం జరుగుతుందన్నారు.15న కనుమ పండుగ సందరేగా గోశాలలో పశువులకు ప్రత్యేక పూజలు,సాయంత్రం పారువేట,ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈ సమావేశంలో ఏఈఓ మధు,ఉప ప్రధాన అర్చకులు జనార్దన్ శర్మ, ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

## గోకులం షెడ్డును ప్రారంభించ నున్న మంత్రి సవిత

**అనంతపురం చీఫ్ బ్యూరో జనవరి 12 పల్లె వెలుగు** గోరంట్ల మండల తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ నాయకులకు కార్యకర్తలు. అందరూ

ఆదివారం ఉదయం 11 గంటలకు జరగబోయే కార్యక్రమానికి హాజరవ్వాలని ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత పాల్గొంటారని పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం గోరంట్ల మేజర్ పంచాయతీ తిప్పరాజుపల్లి గ్రామం నందు నూతనంగా నిర్మించిన గోకులం షెడ్డును మంత్రి చేతుల మీదగా ప్రారంభించనున్నారు.

కావున గోరంట్ల మండలం కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొనవలసిందిగా తెలియజేస్తున్నాం



# స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న త్యాగాలు, భావి తరాలకు స్ఫూర్తిదాయకం.





## - జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు

**కడప- చీఫ్ బ్యూరో జనవరి,11 పల్లె వెలుగు** స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న త్యాగాలు, భావి తరాలకు స్ఫూర్తిదాయకం అని జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు అన్నారు.

శనివారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ మీటింగ్ హాల్ నందు జిల్లా బిసిసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

వడ్డె ఓబన, 11 జనవరి 1807న నంద్యాల జిల్లా, సంజమల మండలంలోని నొస్సం గ్రామంలో జన్మించారు. ఆయన వడ్డె సుబ్బన్న మరియు సుబ్బమ్మ దంపతులకు జన్మించారని, వడ్డె ఓబన్న గ్రామ రక్షకునిగా (తలారి) పని చేసారని అయితే, బ్రిటీష్ పాలనతో గ్రామ రక్షకుల జీతాలు రద్దు చేయబడిన తరువాత, రైతులపై అధిక పన్నులు విధించడం ప్రారంభం కావడంతో, బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమం మొదలైందని అన్నారు. 1845 సం?లో వడ్డె ఓబన్న ఈ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన సుమారు 9,000 మంది సైనికులతో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం మొదలుపెట్టారని చెప్పారు.. ఈ ఉద్యమం శ్రీ ఉయ్యాలవాడ నరసింహ రెడ్డి నేత ృత్వంలో సాగిందని ఈ ఉద్యమం ముఖ్యంగా రైతుల హక్కులను రక్షించడానికి, వారి న్యాయం కోసం పోరాడటానికి మరియు బ్రిటిష్ అధికారానికి వ్యతిరేకంగా నినాదం చేస్తూ సాగిందని అన్నారు.

1846 జూలై 10న, కోవెలకుంట్ల తహసిల్దార్ కార్యాలయం మరియు ఖజానా పై దాడి చేసిన తరువాత, వడ్డె ఓబన్న నేత ృత్వంలో గ్రామస్తులు ఆ స్థలంలోని ఖజానా నిధులను సర్వత్రా పీడనకు గురైన రైతులకు పంపిణీ చేసారు. ఈ ఘటనకు ప్రతిగా, బ్రిటిష్ అధికారులు జాన్ కోక్రెన్ నేత ృత్వంలో తిరుగుబాటుదారులపై పోరు ప్రకటించారని అన్నారు.

జూలై 23 నుండి అక్టోబర్ 6 వరకు జరిగిన అనేక యుద్ధాలలో, వడ్డె ఓబన్న తన సైన్యంతో కలిసి ధైర్యంగా పోరాడారు. ఆయన సైన్యంలో వడ్డె, బోయ, యానాది, చెంచు వంటివారు భాగస్వాములుగా ఉన్నారన్నారు. కానీ, అనేక కష్టాలు, వంచెనల మధ్య బ్రిటిష్ దండలను ఎదుర్కొంటూ పోరాటం సాగించారని అన్నారు.

శ్రీ వడ్డె ఓబన్న బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజల కోసం చేసిన పోరాటంలో ఒక కీలక పాత్ర పోషించారు. ఆయన నేత ృత్వంలో జరిగిన ఉద్యమం, 1857లో జరిగిన స్వాతంత్ర్య సమరానికి ముందు భారతదేశంలోని బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన ప్రతిఘటనలో ఒక ముఖ్యమైన భాగంగా నిలిచిందని చెప్పారు.

తొలి నుండి, వడ్డె ఓబన్న పేద రైతులు, గ్రామస్తుల హక్కులను కాపాడటానికి, వారికి న్యాయం చేయాలని, బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ప్రతిఘటించేందుకు తమ ప్రాణాలను అర్పించారని ఆయన పోరాటంలో వడ్డె, బోయ, యానాది, చెంచు వంటి ఇతర సామాజిక వర్గాలకు చెందిన వ్యక్తులు కూడా పాల్గొని సహకరించారని తెలిపారు. ఈ పోరాటం స్వాతంత్ర్య సాధనలో ముఖ్యమైన ఒక అధ్యాయంగా నిలిచి, వడ్డె ఓబన్నగారిలో ఉన్న ప్రజాస్వామ్య విలువలను మరియు వారి ధైర్యం ప్రజలకు తెలియవచ్చినదని తెలిపారు.

ఈ క్రమంలో, తెలుగు రాష్ట్రాల్లో, ముఖ్యంగా వడ్డెర సంఘంలో ఆయనకు ఉన్న గౌరవం మరింత పెరిగింది. ప్రజలు ఆయనను బ్రిటిష్ పాలను వ్యతిరేకంగా పోరాడిన వీరుడిగా, సామాన్యుల హక్కుల కోసం చేసిన పోరాటంలో నాయకుడిగా గుర్తించడం జరిగిందన్నారు.

ఈ నేపథ్యంలో, 2025 జనవరి 8న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు జి.ఓ.ఎమ్.ఎస్. నెం. 5, సా.ప. (ప్రొటోకాల్- బి) శాఖ ద్వారా ఒక సరికొత్త నిర?యం తీసుకుందని ప్రతీ సంవత్సరం జనవరి 11న "శ్రీ వడ్డె ఓబన్న జయంతి" ని అధికారికంగా జరుపుకోవాలని నిర?యించడం జరిగిందన్నారు. ఈ ఆదేశం శ్రీ వడ్డె ఓబన్నగారి వారసత్వాన్ని గౌరవించేలా, ఆయన త్యాగాలను, సమాజం కోసం ఆయన చేసిన సేవలను గుర్తించుకోవడం కోసం తీసుకోబడిందని అన్నారు.

ఈ నిర?యం, 1857కు ముందు బ్రిటిష్ పాలను వ్యతిరేకంగా జరిగిన ప్రతిఘటనలో వడ్డె ఓబన్నపాత్రను ప్రజలకు మరింతగా పరిచయం చేస్తూ, ఆయన పోరాటానికి సముచిత గుర్తింపును అందిస్తుంది. ఇది కేవలం ఒక జయంతి జరుపుకునే విషయమే కాకుండా, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా చేసిన స్వాతంత్ర్య పోరాటం, ఆగ్రహం, ధైర్యం, ప్రజా ప్రయోజనం కోసం చేసిన క ృషికి నేటి తరం వారి మనస్సులలో గాఢమైన గుర్తింపును అందించే ఒక స్థిరమైన చర్యగా నిలుస్తుందని అన్నారు.

ఈ నిర?యంతో శ్రీ వడ్డె ఓబన్న చేసిన త్యాగాలు, ఆయన జీవితం యువతకు ఒక స్ఫూర్తిగా మారుతుంది. ఈ జయంతి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ఇతర సాహసికులు, స్వాతంత్ర్య యోధుల పోరాటాల ప్రాముఖ్యతను కూడా ప్రజలకు తెలియజేస్తుందని చెప్పారు.

1846, అక్టోబరు 6 న ఉయ్యాలవాడ నరసింహారెడ్డిని పట్టుకునేందుకు బ్రిటిష్ సైన్యం వేగంగా అడుగులు వేస్తుండగా, వడ్డె ఓబన్న గారు పీరుసోముల గ్రామ సమీపంలోని జగన్నాథస్వామి ఆలయం వద్ద ఒక యుద్ధంలో మరిణించినట్లుగా తెలుస్తున్నది. బ్రిటిష్ ఆఫీసర్ కెప్టెన్ నాట్ ఆయనను గాయపరిచారు.

వడ్డె ఓబన్న తన ప్రజల కోసం, రైతుల కోసం, బ్రిటిష్ పాలనను అంతమొందించేందుకు చేసిన త్యాగం, దేశభక్తి, ధైర్యం ప్రజల హ ృదయాలలో నిలిచిపోయింది. ఆయన వీరత్వం మరింతగా తెలుగు రాష్ట్రాలలో గుర్తించబడింది. అక్టోబరు 6 న ఆయన మరణ వార్షికాన్ని, జనవరి 11న ఆయన జయంతిని వివిధ ప్రాంతాలలో చేస్తూ, ఆయనను గౌరవిస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

వడ్డె ఓబన్న భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక గణనీయమైన పాత్రను పోషించిన ముఖ్యమైన వ్యక్తి, ఆయన స్వరాజ్యం కోసం చేసిన క ృషి, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగించిన ఉద్యమం మరియు సామాన్య ప్రజల కోసం చేసిన పోరాటం ఇప్పుడు అందరిచే అనుసరించబడుతుంది.

తొలుత స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాని ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బి.సి. సంక్షేమ శాఖ అధికారి క ృష?య్య, సాంఘీక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, స్టెప్ సీఈవో సాయి గ్రేస్ వడ్డెర కుల నాయకులు నారాయణ, రమణ, లింగమూర్తి, రమణ, బండారు వెంకటరమణ, వల్లెపు నాగేశ్వరరావు, సింహాద్రి, గండికోట వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు భూములు ఇప్పించిన ఘనత సీపీఐ పార్టీదే



**మహానంది జనవరి 11 పల్లె వెలుగు** భూమి లేని నిరుపేదలకు ప్రభుత్వ భూములను ఇప్పించిన ఘనత సీపీఐ పార్టీదే అని మహానంది మండల కార్యదర్శి సామేలు అన్నారు. శనివారం అబ్బీపురం గ్రామంలోని చెంచుగూడెంలో శతజయంతి ఉత్సవాలలో భాగంగా పార్టీ పతకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ పార్టీ నిరుపేదల సమస్యల కోసం అలుపెరగని పోరాటం చేసిందన్నారు. అనంతరం కాలనీ వాసులకు సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి గ్రామ సర్పంచి శవ్య శ్రీలక్ష్మి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మహానంది మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉల్లి మధు, సిపిఐ సీనియర్ నాయకులు వెంకటేష్, వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి బాబా పక్రుద్దీన్, సోమన్న, సీపీఐ నాయకురాలు మహేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ ఆయా మృతి



**మహానంది, జనవరి 11 పల్లె వెలుగు -.** మహానంది మండలం బుకాపురం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో ఆయాగా విధులు నిర్వహిస్తున్న మద్దమ్మ( 59)శనివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మ ృతి చెందినట్లు నిర్వాహకురాలు చండీదేవి తెలిపారు. గత కొంత కాలంగా ఆనారోగ్యంతో బాధపడుతున్న ఆమె నంద్యాల లోని ఒక వైద్య శాలలో చికిత్స పొందుతూ కొలుకోలేక మ ృతిచెందినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న అంగన్వాడీ నిర్వాహకులు చండీదేవి, కళావతి, పదవీ విరమణ చేసిన గ్రామ రెవెన్యూ అధికారి పాములేటి లు మ ృతదేహం వద్ద నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు సానుభూతిని తెలిపారు.

# మహానంది క్షేత్రంలో నేటి అర్ధరాత్రి నుంచి వార్షిక ఆరుద్రోత్సవం పూజలు



**మహానంది జనవరి 11 పల్లె వెలుగు** మహానంది క్షేత్రంలో వార్షిక ఆరుద్రోత్సవం వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు మహానంది దేవస్థానం ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి, వేదపండితులు రవిశంకర్ అవధాని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధనుర్మాస ప్రయుక్త వార్షిక ఆర్ద్రోత్సవం సందర్భంగా లోక కల్యాణార్థం 12,వ తేదీ (ఆదివారం) అర్ధరాత్రి 12 గంటల నుంచి తెల్లవారుజామున 4 (సోమవారం ) 4 గంటల వరకు శ్రీ మహానందీశ్వర స్వామివారికి వైభవంగా అన్నాభిషేక కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంకు హైదరాబాద్ వాస్తవ్యులు వారణాసి రామ్మోహన్ రావు, విజయలక్ష్మి దంపతుల సహకారంతో జరుగుతుందన్నారు. అభిషేకించిన అన్నప్రసాదము భక్తులందరికీ పంపిణీ చేయబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి క ృపకు పాత్రులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు, ఉప ప్రధాన అర్చకులు జనార్దన్ శర్మ, ఆలయ పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న ఏపీ ట్రాన్స్ఫోర్ట్ డైరెక్టర్ ఏకేవి భాస్కర్

**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 12 పల్లె వెలుగు** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఎగవదిగువ అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామిని ఏపీ ట్రాన్స్కో గ్రిడ్ అండ్ ట్రాన్స్మిషన్ మేనేజ్మెంట్ డైరెక్టర్ ఏకేవి భాస్కర్ దర్శించుకున్నారు ఆదివారం కుటుంబ సమేతంగా దిగువ అహోబిలం చేరుకున్నారు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు అనంతరం ఎగువ దిగువ అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామిని ఏ డి ఏ రవికాంత్ చౌదరితో కలిసి దర్శించుకున్నారు స్వామివారి దర్శించుకున్న ఆయనకు ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు



# మినీ గోకులాలతో రైతులకు ఆర్థిక భరోసా: మంత్రి నాదెండ్ల



తెనాలి నియోజకవర్గంలోని కొల్లిపర మండలం అత్తోట గ్రామంలో నూతనంగా నిర్మించిన మినీ గోకులం షెడ్లను మంత్రి నాదెండ్ల మనోహర్ ఈరోజు ఉదయం ప్రారంభించారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఈ మినీ గోకులం షెడ్లను నిర్మించారు. అలాగే పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల కార్యక్రమాలను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల పశువులకు గ్రాసం వేసి కొంతసేపు వాటితో గడిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా నేడు మినీ గోకులం షెడ్లను ప్రారంభించామని తెలిపారు. మినీ గోకులాలతో రైతులకు ఆర్థిక బాసట, ఉపాధి లభిస్తుందని అన్నారు. ఈ పథకంలో రైతులు 10% ఏర్పాటు చేసుకుంటే, ప్రభుత్వం 90% సబ్సిడీ అందిస్తోందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందని నాదెండ్ల తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో గుంతలు పూడ్చే పనులు కూడా నిర్వహించలేని పరిస్థితి ఉండేదని విమర్శించారు. డిప్యూటీ సీఎం గా పవన్ కళ్యాణ్ ప్రమాణస్వీకారం చేసిన తర్వాత పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గత ఏడాది పల్లెల్లో రహదారుల నిర్మాణం జరిగిందన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెనాలి నియోజకవర్గం లో గ్రామీణ రహదారుల నిర్మాణం కోసం మరో 25 కోట్ల రూపాయలు కేటాయించిన విషయాన్ని మంత్రి తెలిపారు.

ఇక, మంత్రి నాదెండ్ల అత్తోట గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు భోగి పండ్లు పోసి సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162
Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com